

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

రాష్ట్రంలో వైసీపీ నాయకులు పంచభూతాలను మింగేశారు. ప్రజల ఇళ్లపైనా ఈ రాక్షసులు పడతారని ... నేను ముందే చెప్పా ఎవరూ నమ్మలేదు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో అదే జరుగుతుంది. విశాఖలో జరిగిన వైసీపీ ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ అక్కడి పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. హుద్ హుద్‌ను సైతం తట్టుకున్న విశాఖ... నేడు అక్రమార్కులకు విలవిల్లాడుతుంది. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేసింది

# జగన్ మనుషులే!



- కబ్జాభూముల వాటాలో తేడా రావడం వల్లే కిడ్నాప్
- సింహపురితో మార్పు మొదలైంది... జగన్ పనైపోయింది!
- జీతాలివ్వలేని వాడు మూడు రాజధానులు కడతాడంట
- క్లైమోర్ మైన్లకే భయపడనోళ్లం... కోడిగుడ్డు బ్యాచ్‌కి భయపడతామా?
- అనంతసాగరం బహిరంగసభలో నిప్పులు చెరిగిన నారా లోకేష్

- వివరాలు లోపలి పేజీల్లో..

# వైసీపీ నేతలు రాష్ట్రంలో పంచ భూతాలను మింగేశారు



- ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైంది... ఇక తరిమికొట్టడమే మిగిలింది
- భయపెట్టి ఎక్కువ కాలం రాజ్యం చేయ లేరు... నియంత కిమ్ సోదరుడే జగన్
- పులివెందులలో భయపెట్టి గెలుస్తున్నారు.. కుప్పంలో ప్రజల అభిమానంతో గెలుస్తున్నాం
- హుద్ హుద్‌కు భయపడని విశాఖ.... వైసీపీ అక్రమార్కులకు వణికిపోతోంది!
- కుప్పంలో మీడియాతో చిట్‌చాట్‌లో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

3






తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించటంలో జాప్యానికి నిరసనగా శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న టీడీపీ నేతలు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, ఎమ్మెల్యే డోలా వీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే శ్రావణకుమార్ తదితరులు.

- వివరాలు 8 పేజీలో..

చైతన్యరథం

# వైసీపీ నేతలు రాష్ట్రంలో పంచ భూతాలను మింగేశారు

- ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైంది... ఇక తరిమికొట్టడమే మిగిలింది
- భయపెట్టి ఎక్కువ కాలం రాజ్యం చేయ లేరు... నియంత కిమ్ సోదరుడే జగన్
- పులివెందులలో భయపెట్టి గెలుస్తున్నారు.. కుప్పంలో ప్రజల అభిమానంతో గెలుస్తున్నాం
- హుద్ హుద్‌కు భయపడని విశాఖ.... వైసీపీ అక్రమార్కులకు వణికిపోతోంది!
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే నా లక్ష్యం, ఆదరించిన ప్రజలపై అదే నా బాధ్యత
- కుప్పంలో మీడియాతో చిట్‌చాట్‌లో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు



కుప్పం: రాష్ట్రంలో వైసీపీ నాయకులు పంచభూతాలను మింగేసారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజల ఇళ్లపైనా ఈ రాక్షసులు పడతారు అని నేను చెపితే ముందుగా అంతా నమ్మ లేదని... కానీ ఇప్పుడు రాష్ట్రంలో అదే జరుగుతుంది కదా అన్నారు. విశాఖలో జరిగిన వైసీపీ ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ ఉదంతం వైజాగ్‌లో నేటి పరిస్థితులకు ఒక ఉదాహరణ అని చంద్రబాబు నాయుడు అన్నారు. హుద్ హుద్ తుఫాన్‌ను సైతం తట్టుకున్న విశాఖ... నేడు అక్ర మార్కులకు విలవిల్లాడుతుందన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న చంద్రబాబు శుక్రవారం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యక్తులను, ప్రజలను భయపెట్టి జగన్ ఇంతకాలం పాలన చేశాడన్నారు. అయితే ఇప్ప టి వరకు జనం అన్నీ భరించారని...ఇప్పుడు ఎదురు తిరుగుతున్నారు... తిరుగుబాటు మొదలైంది అన్నారు. ఇక రానున్న రోజుల్లో వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేయ డమే మిగిలింది అన్నారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు, నియంత కిమ్ జంగ్ సోదరుడిలా రాష్ట్రంలో సీఎం జగన్ వ్యవహరిస్తున్నారని చంద్రబాబు అన్నారు. పులి వెందులలో జగన్ భయపెట్టి గెలుస్తున్నారని.... కానీ కుప్పంలో ప్రజల అభిమానంతో తాను గెలుస్తున్నానని అన్నారు. కుప్పంలో నేడు అన్ని అభివృద్ధి పనులు నిలిపివేసింది వాస్తవం కాదా అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టాల్సిన బాధ్యత సీనియర్ నేతగా తనకు ఉందని చంద్రబాబు చెప్పారు. నాలుగు దశాబ్దాలుగా నన్ను ప్రజలు ఆదరిస్తున్నారు....రాష్ట్రాన్ని గాడిన పెట్టి వారి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అందరిలా భయపడి నేను రాష్ట్రాన్ని వదిలేస్తే.... రాష్ట్రం పూర్తిగా నాశనం అవుతుంది... అలాంటి పరిస్థితి వస్తే ఎక్కువ బాధపడేది తానే అని చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో ప్రజల స్థితిగతులు చూసి మహానాడులో మేనిఫెస్టో విడుదల చేశాం అని చెప్పారు. పేదలను ధనికులను చేయడం అనేది తన సంకల్పం అని వివరించారు. దానిపైనా విమర్శలు చేస్తున్నారని... గతంలో హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధితో అక్కడ పరిస్థితులు మారలేదా... ఇదీ కూడా అలాగే సాకారం చేస్తానని చెప్పారు. అప్పులు చేసుకుంటూ పోవడం గొప్పవిషయం కాదని... సంపద సృష్టించి... దాన్ని పేదలకు పంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. నేడు రాష్ట్రంలో ప్రభుత్వ ఆదాయం ఎందుకు పడిపోయిందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణకు ఏపీకి మధ్య ఆదాయాల్లో వ్యత్యాసం రూ.40 వేల కోట్లు ఉందని... టీడీపీ ప్రభుత్వం ఉండి ఉంటే ఈ నష్టం ఉండేది కాదు అన్నారు. ఇలా వచ్చిన సొమ్ముతో సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చని చెప్పారు. 2014 తరువాత 5 ఏళ్లలోనే ఎంతో అభివృద్ధి చేశామని.... మధ్యలో ఓటమిలేకుండా తెలుగుదేశం గెలిచి ఉంటే రాష్ట్రం ఎక్కడ ఉండేదో ఊహించండి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యాసలో పడి పార్టీకి ప్రాధాన్యం ఇవ్వకపోవడం అనేది వాస్తవమేనని... దీని వల్ల కూడా నష్టం జరిగిందని చంద్రబాబు చెప్పారు. పవన్ కళ్యాణ పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు తీవ్ర అభ్యంతరకరం అని చంద్రబాబు నాయుడు అన్నారు. నిత్యం బూతులు తిట్టడం, ఎదురు దాడి చేయడమే వైసీపీ నేతలు, మంత్రులు పనిగా పెట్టుకున్నారని మీడియాతో చిట్‌చాట్‌లో చంద్రబాబునాయుడు అభిప్రాయ పడ్డారు.

## జీఎఫ్ఎస్‌టీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లో సదస్సు

**చైర్మన్ హెూదాలో హాజరు కానున్న చంద్రబాబు**

జీఎఫ్ఎస్‌టీ (గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్) ఆధ్వర్యంలో శనివారం (17.06.23) హైదరాబాద్‌లో డీప్ టెక్నాలజీస్ అనే అంశంపై సదస్సు జరగనుంది. జీఎఫ్ఎస్‌టీ చైర్మన్‌గా ఉన్న టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొంటారు.

జీఎఫ్ఎస్‌టీ వివరాలు

గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే ఈ సంస్థ లాభాపేక్ష రహిత సంస్థ(నాన్ ప్రాఫిటబుల్ ఆర్గనైజేషన్)గా పనిచేస్తోంది. మూడేళ్ల క్రితం ఏర్పాటై నది. ఈ సంస్థకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు చైర్మన్‌గా ఉన్నారు. దీనిలో ఆర్థిక రంగ నిపుణులు, పర్యావరణ వేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హెూదాల్లో పని చేసిన అధికారులు, కార్పొరేట్ ప్రముఖులు, విద్య వైద్య, న్యాయ, మీడియా రంగ నిపుణులు, కార్పొరేట్ రంగ వ్యక్తులు ఉన్నారు. పాలసీల రూపకల్పన, రీసెర్చ్, నాలెడ్జ్ షేరింగ్ అనే అంశాలకు జిఎఫ్ఎస్టి వేదికగా పనిచేస్తోంది. మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగం, లాజిస్టిక్స్, తయారీ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ పరిశ్రమలు, టెక్నాలజీ, స్టార్ట్-అప్ ఎకో సిస్టమ్, వాతావరణ మార్పులు, ప్రజా ఆరోగ్యం వంటి అంశాల పై జీఎఫ్ఎస్‌టీ పని చేస్తుంది. భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 100 ఏళ్లు పూర్తి చేసుకునే 2047 నాటికి ప్రపంచ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా రూపొందే అవకా శం ఉంది. దీనిలో భాగంగా స్ట్రాటజీస్ ఫర్ ఇండియా @ 100 అనే కాన్సెప్ట్‌పై జీఎఫ్ఎస్‌టీ పనిచేస్తుంది. ఆయా రంగాల నిపుణులు, విద్యావేత్తలు, సంస్థలు, వ్యక్తుల భాగస్వామ్యంతో నివేదికలు సిద్ధం చేస్తుంది. రానున్న రోజుల్లో మూడు అంశాలపై ఆయా రంగాల నిపుణులతో జిఎఫ్ఎస్‌టి సదస్సులు నిర్వహించబోతోంది. జూన్ నెలలో డీప్ టెక్నాలజీస్, సెప్టెంబర్‌లో లాజిస్టిక్స్, డిసెంబర్‌లో ఫార్మా అండ్ హెల్త్ కేర్ సెక్టార్లపై సదస్సు లు నిర్వహిస్తోంది. ఈ సదస్సుల్లో ఆయా రంగాలకు చెందిన జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, ప్రముఖులు పాల్గొంటారు. రానున్న రోజుల్లో ఈ విభాగాల్లో, రంగాల్లో తీసుకురావాల్సిన పాలసీలపై చర్చించి నివేదికలు సిద్ధం చేస్తారు. ఈ నివేదికలను నీతిఆయోగ్, కేంద్ర ప్రభుత్వ సంస్థలతో, పలు ఏజెన్సీలతో పంచుకుంటారు. తద్వారా మెరుగైన పాలసీల రూపకల్పనకు తమ వంతుగా సహకారం అందించనున్నారు.



చైతన్యరథం

# ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేసింది జగన్ మనుషులే!



ఆత్మకూరు: విశాఖలో ఎంపి ఎంవి సత్యనారాయణ కుటుంబసభ్యుల కిడ్నాప్ స్కెచ్ వేసింది జగన్ సొంత మనుషులే. ఎంపీ సత్యనారాయణ కొడుకు, భార్య ఆడిటర్ జివి ని ఒక గ్యాంగ్ కిడ్నాప్ చేసింది. భూకబ్జాల వాటాల్లో తేడా వచ్చింది అందుకే ఈ కిడ్నాప్ జరిగిందని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరంలో నిర్వహించిన బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ... జగన్ విశాఖ ను క్రైం క్యాపిటల్ చేసాడని అమిత్ షా గారు అంటే జగన్ మనోభావాలు దెబ్బతిన్నాయి అంట, మంత్రులంతా రోడ్లు మీదకి వచ్చి మొరిగారు. ఇప్పుడు ఎం జరిగింది? అమిత్ షా గారు మాట్లాడింది నిజం అని తేలింది, దీనికి జగన్ ఏమని సమాధానం చెబుతారు?

## యువగళం రాకతో వైసీపీ నేతలు గజగజ

సింహపురితో మార్పు మొదలైంది. జగన్ పనైపోయింది. రాయలసీమ జిల్లాల్లో నేను అడుగుపెట్టిన తరువాత వైసిపి నేతలు గజగజా వణికారు. నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టక ముందే వైసిపి నేతలు ప్యాంట్లు తడుపుకున్నారు, నెల్లూరు జిల్లా నుండే మార్పు మొదలు అవుతుందని నేను జనవరి లోనే చెప్పాను. యువగళాన్ని అడ్డుకోవడానికి జగన్ అడ్డదారులు తొక్కాడు. జిఓ.1 తెచ్చాడు.

మడిచి ఎక్కడ పెట్టుకుంటావో పెట్టుకో అని చెప్పా. యువగళానికి వస్తున్న జనాన్ని చూసి జగన్ కి ఫ్రస్ట్రేషన్ వచ్చింది. ఇక ఏమి చెయ్యలేక కోడికత్తి బ్యాచ్ ని పంపి కోడిగుడ్లు వేయించాడు. క్లైమోర్ మైన్లకే భయపడని కుటుంబం మాది కోడికత్తి బ్యాచ్ కి భయపడతామా? కోడిగుడ్లు విసిరిన కోడికత్తి బ్యాచ్ కి మన వాళ్లు మొఖం మీద ఆమ్లెట్లు వేసి పంపారు.

## ఆత్మకూరు నేలపై పాదయాత్ర నా అదృష్టం

ఆత్మకూరు లో ఎంట్రీ అదుర్స్, సింహపురి లో యువగళం గర్జన మొదలైంది. ఆత్మకూరు ప్రజలకు ఆత్మాభిమానం ఎక్కువ. ధర్మం వైపు నిలబడతారు. దానం చేసే గుణం ఇక్కడి ప్రజలకు ఉంది. రాజులు ఏలిన నేల ఆత్మకూరు. నెల్లూరు జిల్లా కు జీవనాడి ఆత్మకూరు. జిల్లా మొత్తానికి సాగు, తాగు నీరు అందించే సోమశిల జలాశయం ఉంది ఇక్కడే. అలఘునాథుని దేవాలయం, ఏఎస్ పేట దర్గా ఉన్న పుణ్య భూమి ఆత్మకూరు. స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. ఘన చరిత్ర ఉన్న ఆత్మకూరు నేల పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

## జగన్ ఒక ఫెయిల్డ్ సిఎం!

జగన్ ఒక ఫెయిల్డ్ సీఎం. ఈ మాట ఎందుకు అంటున్నానో ఒకే ఒక్క ఉదాహరణ చెబుతా. బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాల్ గారు. ఆయన పేషీలో సిబ్బందికి 7 నెలలుగా జీతాలు ఇవ్వలేదు. సిబ్బందికి మండింది. ఏకంగా మంత్రి పేషీకి తాళాలు వేసి వెళ్లిపోయారు. వాళ్ళకి జీతాలు ఎక్కడి నుండి రావాలో తెలుసా? బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్. అంటే ఇక్కడ సీఎం ఫెయిల్, బీసీ శాఖ మంత్రి ఫెయిల్, ప్రభుత్వం ఫెయిల్, బీసీ కార్పొరేషన్ ఫెయిల్, కాపు కార్పొరేషన్ ఫెయిల్. సిబ్బందికి జీతాలు ఇచ్చి, చంద్రబాబు గారు కట్టిన సచివాలయం కూర్చోవడం చేతగాని వాళ్లు మూడు రాజధానులు కడతాం అని బిల్డప్ ఇస్తున్నారు.

## ఆరుద్రపై పిచ్చి ముద్ర వేస్తారా?

జగన్ ది కన్నింగ్ బుద్ధి. తల్లి, చెల్లితో పాటు నమ్మి ఓటేసిన అందరిని మోసం చేసాడు. అందుకే కన్నింగ్ జగన్ అని పేరు పెట్టా. సీఎం ఇంట్లో వాళ్లకి రక్షణ లేదు. జగన్ ఇంటి పక్కనున్న మహిళలకి భద్రత లేదు. సీఎం నియోజకవర్గంలో స్త్రీలపై దాడులు ఆపేవారే లేరు. రాష్ట్రంలో వేలాది మంది మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో కన్నింగ్ జగన్ హ్యాపీగా పడుకున్నాడు. నెల్లూరు జిల్లాలో పట్టపగలే యువతిపై గ్యాంగ్ రేప్ కి పాల్పడ్డారు. గన్ కంటే ముందు వస్తాడని బిల్డప్ ఇచ్చుకున్న జగన్ ఎక్కడ? తన బిడ్డని బతికించుకునేందుకు ఆత్మహత్యకు యత్నించింది తల్లి ఆరుద్ర. ఆ తల్లిని ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి..ఆమె పై పిచ్చిదనే ముద్ర వేసి పిచ్చాసు పత్రిలో చేర్పించడం దారుణం. ఆ తల్లికి టీడిపి అండగా ఉంటుంది. పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలో దళితుడైన కృష్ణయ్యని అత్యంత దారుణంగా చంపేస్తే...ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారు?

## విద్యార్థులు పెరిగింది ఎక్కడ?

డిజిటల్ బోర్డు మీద చేత్తో చెరిపే మేధావి కన్నింగ్ జగన్ ప్రభుత్వ స్కూళ్ల లో విద్యార్థులు పెరిగారు అని చెబుతున్నాడు. ఇంగ్లీష్ అనడం కూడా రాక వింగ్లీష్ అంటున్నాడు. 2022-23 లో 47,40,421విద్యార్థులకి విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. 2023-24 లో 43,10,165 కిట్లు విద్యార్థులకి ఇచ్చారు. 4 లక్షల 30 వేల మంది విద్యార్థులు తగ్గారు.మరి కన్నింగ్ జగన్ చెప్పిన పెరిగిన విద్యార్థులు ఎక్గడ వున్నారో?కన్నింగ్ జగన్ ప్రజలకు కరెంట్ షాక్ ఇస్తున్నాడు. మే కరెంట్ బిల్లు పట్టుకుంటే షాక్ కొట్టిందా? ఒక్క మే నెలలో జగన్ బాదుడు ఎంతో తెలుసా? రూ.11,300 కోట్లు. ఒక సారి ట్రూ అప్ ఛార్జీలు, రెండు సార్లు అడ్జెస్ట్మెంట్ ఛార్జీలు పెంచాడు. సీఎం గా ప్రమాణస్వీకారం చేస్తూ విద్యుత్ బిల్లులు తగ్గించేస్తా అన్నాడు. ఇప్పుడు వందల్లో బిల్లు వచ్చే వారికి వేలల్లో వస్తుంది. వైసిపి ఫ్యాన్ పర్మినెంట్ గా స్విచ్ ఆఫ్ చెయ్యండి మీపై పడిన భారం తగ్గుతుంది.

## జగన్‌కు అబద్ధాలు చెప్పే జబ్బు

కన్నింగ్ జగన్‌కి ఒక జబ్బు ఉంది. మైథోమానియా సిండ్రోమ్(mythomania syndrome) తో జగన్ బాధపడుతున్నాడు. ఈ జబ్బు లక్షణాలు ఏంటో తెలుసా? ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు అబద్ధాలు చెప్పడం ఈ జబ్బు లక్షణం. మైథోమానియా సిండ్రోమ్ వలనే జగన్ నేను పేదవాడ్ని అంటూ పదే పదే అబద్ధం చెబుతున్నాడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నా, లక్ష రూపాయల చెప్పులు వేసుకొని తిరుగుతున్నా, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగుతున్నా పేదవాడ్ని అంటూ అబద్ధం చెబుతాడు. బెంగుళూరు లో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. మైథోమానియా సిండ్రోమ్ వలన జగన్ అబద్ధాలు చెబుతూ అబద్ధంలోనే బ్రతికేస్తాడు.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్!

కన్నింగ్ జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. కన్నింగ్ జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్, రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది

(మిగతా వివరాలు 5వ పేజీలో)





చైతన్యరథం

# ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేసింది జగన్ మనుషులే!



త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. కన్నింగ్ జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. కన్నింగ్ జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ కన్నింగ్ జగన్.

## మహాశక్తితో మహిళల కష్టాలు తీరుస్తాం!

కన్నింగ్ జగన్ మహిళల్ని నమ్మించి ముంచేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఎం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం: మహిళలకు ఉచిత ప్రయాణం.

## అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ భృతి

కన్నింగ్ జగన్ యువత ఎప్పటికీ పేదరికంలో ఉండాలని కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## మోటార్లకు మీటర్లతో రైతులకు ఉరితాళ్లు

కన్నింగ్ జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. కన్నింగ్ జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. మీటర్లు రైతులకు ఉరితాళ్లు. రైతుల బాధలు చూసాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. కన్నింగ్ జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. జీతం ఒకటో తారీఖున వచ్చే దిక్కు లేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టీఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది.

## బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం!

బీసీలు పడుతున్న కష్టాలు నేను చూసాను. 26 వేల అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం.

## మైనారిటీలకు తీరని ద్రోహం

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజిరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీ లకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హాన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 ఎన్నికల్లో మీరు ఎంతో కష్టపడి డబ్బు ఖర్చు చేసి జగన్‌ని గెలిపించు కున్నారు. ఇప్పుడు మీకు కనీస గౌరవం అయినా ఉందా. నాడు-నేడు అన్ని సామాజిక వర్గాలకు సమాన గౌరవం ఇచ్చింది ఒక్క టీడీపీ మాత్రమే.

## ఆత్మకూరులో అవినీతి పుల్లు... అభివృద్ధి నిల్లు!

ఆత్మకూరు ని అద్భుతంగా అభివృద్ధి చేస్తారని మీరు వైసిపి ని భారీ మెజారిటీ తో గెలిపించారు. మీరు నమ్మి గెలిపించిన వైసిపి ఆత్మకూరు కి చేసింది గుండుసున్నా. ఆత్మకూరు లో అభివృద్ధి నిల్లు...వైసిపి నేతల అవినీతి పుల్లు. పెన్నా నదిని ఏటిఎస్ (ఎనీ టైం స్యాండ్) లా మార్చుకున్నారు వైసిపి నేతలు. విపరీతంగా ఇసుకను దోచేస్తున్నారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది మంటూ కొంత మంది గ్రావెల్ అక్రమ రవాణా చేస్తున్నారు. ఏకంగా నాడు- నేడు పనుల కోసం వచ్చిన మెటీరియల్ తో వైసిపి నాయకులు ఇళ్లు నిర్మించుకుంటున్నారు. చనిపోయిన గౌతమ్ రెడ్డి గారికి, ఆత్మకూరు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేసాడు జగన్. సెంచరీ ప్లై వుడ్ కంపెనీని ఆత్మకూరు కి తీసుకొస్తే జగన్ దానిని దొంగలా ఎత్తుకు పోయాడు. గౌతమ్ రెడ్డి ఆత్మకు శాంతి లేకుండా చేశాడు జగన్.

## వారివల్లే ప్రమాదంలో సోమశిల డ్యామ్

అవగాహన లేని సీఎం, హాఫ్ నాలెడ్జ్ ఇరిగేషన్ మంత్రి కారణంగా సోమశిల డ్యామ్ ప్రమాదంలో పడింది. పబ్లిసిటీ పిచ్చతో 78 టిఎంసి ఫుల్ కెపాసిటీ నింపి డ్రోన్ షాట్స్ తీసి బిల్డప్ ఇవ్వాలని చూసారు. ఆ దెబ్బకి సోమశిల గేట్లు ప్రమాదంలో పడి పరిస్థితి డేంజర్ గా మారింది. జగన్ ది ఎంత చెత్త పాలనో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. రూ.300 కరెంట్ వైరు కొనలేక. జనరేటర్ లో డీజిల్ అయిపోయి టైం కి గేట్లు ఎత్తలేకపోయారు. ఎమర్జెన్సీ లో రాంగ్ డైరెక్షన్ లో గేట్లు ఎత్తడంతో డ్యామ్ దెబ్బతింది. వంద కోట్లకు పైగా నష్టం జరిగింది. నివార్ తుఫాను టైం లో జగన్ పిచ్చి చేష్టలతో ఒకేసారి 8 లక్షల క్యూసెక్కుల నీళ్లు కిందకి వదిలారు. దీనితో ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు సిటీ ,నెల్లూరు రూరల్ నియోజకవర్గాలు మునిగిపోయాయి. పంటలు, ఇళ్లు మునిగిపోయి 2 వేల కోట్ల నష్టం కలిగింది. ఇప్పటి వరకూ రూపాయి నష్ట పరిహారం ఇవ్వలేదు. సోమశిల డ్యాంకు రిపేర్లు చెయ్యలేదు.

## ఆత్మకూరును అనాధగా వదిలేశారు!

ఆత్మకూరు బై ఎలక్షన్ లో మంత్రులంతా ప్రచారం చేసా రు. వందల హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఆత్మకూరు ని అనాధగా వదిలేసారు. పేరుకే విక్రమ్ రెడ్డి ఎమ్మెల్యే కానీ రిమోట్ బంధువు వెంకటేశ్వర రెడ్డి దగ్గర ఉంది. కాంట్రా క్టులు, ఇసుక దందా, ఎర్రచందనం స్మగ్లింగ్, అక్రమ లే అవుట్లు, మైనింగ్ డీల్స్ అన్ని నెల్లూరు కేంద్రంగా వెంకటే శ్వరరెడ్డి సిండికేట్ సెటిల్ చేస్తుంది. ఆత్మకూరుకి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. ఇచ్చిన ఒక్క హామీ నెరవేర లేదు. సరే సీఎం గా ఇచ్చిన హామీ అయినా నిలబెట్టు కున్నాడా అంటే అదీ లేదు. సంఘం బ్యారేజ్ ప్రారంభోత్స వానికి వచ్చిన జగన్ ఆత్మకూరు కి రూ.85 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. 12 ఇరిగేషన్ పనుల కోసం రూ.40 కోట్లు, 20 గ్రామాల్లో రోడ్లు వెయ్యడానికి రూ.14 కోట్లు, సంఘం బ్యారేజ్ నుండి నేషనల్ హైవే వరకూ రోడ్డు వెయ్యడానికి 15 కోట్లు, సంఘంలో తాగు నీటి కోసం 4 కోట్లు. ఇందులో ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. 9 ఎన్నికల్లో కేవలం రెండు సార్లే టీడీపీ ని గెలిపించినా ఆత్మకూరు ని అభివృద్ధి చేసాం. సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చేసింది టీడీపీ. సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్మించింది టీడీపీ. టిడ్కో ఇళ్లు కట్టింది, రోడ్లు వేసింది టీడీపీ. కానీ మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు.

## అధికారంలోకి వచ్చాక సోమశిల హైలెవల్ కెనాల్!

టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సోమశిల హై లెవల్ కెనాల్ యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి సాగునీరు అందిస్తాం. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే సిబ్బందిని పెంచి కావాల్సిన వసతులు ఏర్పాటు చేస్తాం. ట్రోమా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. పరిశ్రమలు తీసుకొచ్చి మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు ని అభివృద్ధి చేస్తాం. యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. డ్రైనేజ్ వ్యవస్థ బాలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లు వేస్తాం. డ్రైనేజ్ ఏర్పాటు చేస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం.

## టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టినవారిని వదలను

పత్తి, మిర్చి, పొగాకు, పసుపు, వరి, జామాయిల్, హార్టీ కల్చర్ రైతులు పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను పూర్తిచెయ్యలేని చెత్త ప్రభుత్వం ఇది. టీడీపీ అధికారంలోకి వచ్చిన టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ఇస్తాం. టీడీపీ కార్యకర్తల ను కిరాతకంగా హత్య చేసారు, అక్రమ కేసులు పెట్టి వేధించారు. ఎవ్వరిని వదిలి పెట్టను వడ్డీతో సహా చెల్లిస్తా. టీడీపీ నాయకుల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టిన వారు ఆత్మకూరు లో ఉన్నా, అమెరికా లో ఉన్నా పట్టుకొచ్చి లోపలేస్తా.

చైతన్యరథం

## ఆత్మకూరు నియోజకవర్గంలో...

# దుమ్ములేపిన యువగళం

**అనంతసాగరం బహిరంగసభకు భారీగా తరలివచ్చిన జనం / వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించిన పాదయాత్ర**



ఆత్మకూరు: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో దుమ్ములేపింది. 128వరోజు పాదయాత్ర అనంతసాగరం శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. యువనేతకు చూసేందుకు దారిపొడవునా జనం పెద్దఎత్తున తరలిరావడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. అనంతసాగరం జంక్షన్ లో నిర్వహించిన బహిరంగసభకు జనం కిటకిటలాడారు. సభలో యువనేత మాట్లాడుతున్నంతసేపు కార్యకర్తల స్పందనతో సభ హెూరెత్తింది. యువనేతను వివిధ వర్గాల ప్రజలకు హారతులు పట్టి గ్రామాల్లోకి ఆహ్వానించారు. మహిళలు, వృద్ధులు, యువకులు లోకేష్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. మరో ఏడాది ఓపిక పట్టాలని, రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పి ముందుకు సాగారు. అనంతసాగరంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర మంచాలపల్లి, ఉప్పరపాడు మీదుగా వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. వెంకటగిరి ఇన్ చార్జి కురుగుండ్ల రామకృష్ణ నేతృత్వంలో యువనేతకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. యువకులు భారీఎత్తున బాణాసంచా కాలుస్తూ వినాదాలు చేస్తూ యువనేతను స్వాగతించారు. 128వరోజు యువనేత లోకేష్ 14.4 కి.మీ. దూరం పాదయత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1638.3 కి.మీ. మేర పూర్తయింది. వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో వారంరోజులపాటు యువనేత లోకేష్ పాదయాత్ర కొనసాగనుంది.

### యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

దళారుల కారణంగా ఖర్చులు కూడా మిగల్లేదు -రామసుబ్బయ్య, మహిమలూరు, ఆత్మకూరు మండలం

పది ఎకరాలు వరి సాగు చేశాను. ఏడు వందల బస్తాల ధాన్యం పండింది. కొనడానికి ప్రభుత్వం ముందుకు రాలేదు.. అడిగితే కొంటాము..నమోదు చేసుకున్నాం అన్నారు. 17 రోజుల పాటు చూసి వ్యాపారులకు అమ్ముకున్నా. 45 కేజీల బస్తాకు 5 కేజీల తరుగు తీశారు. 700 బస్తాలకు 350 కేజీలు దళారులకు వెళ్లాయి. 40 కేజీల బస్తా ధర కూడా రూ.750కి కొన్నారు. ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి అయింది. తరుగు తీసివేయకుండా ఉంటే మరికొంత లాభం వచ్చేది. వచ్చిన ఆదాయం పెట్టుబడికి, చేసిన చాకిరీకి సరిపోయింది.

---

## వైసీపీ అంతమొందిస్తే...

# టిడిపి ఆదుకుంది!

- వైసీపీ చేతిలో హత్యకి గురైన టిడిపి కార్యకర్త
- బాధిత కుటుంబానికి రూ.5లక్షల సాయం అందజేసిన లోకేష్

వైసిపి నేతల చేతిలో హత్యగావించబడిన కార్యకర్త కుటుంబానికి టీడిపి యువనేత నారా లోకేష్ అనంతసాగరంలో జరిగిన బహిరంగసభ వేదికపై రూ.5లక్షల సాయం అందించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలం మినగల్లు గ్రామానికి చెందిన సీనియర్ టీడిపి కార్యకర్త చిట్టిబోయిన పెద్ద వెంగయ్యని వైసీపీ నేతలు అత్యంత దారుణంగా హతమార్చారు. వైసీపీ ఇంటి పెద్దని చంపడంతో వారి కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత తెలుగుదేశం తీసుకుంది. అనంతసాగరంలో శుక్రవారం నిర్వహించిన బహిరంగసభలో మృతుడు భార్య ధన లక్ష్మమ్మకి లోకేష్ రూ.5లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. తెలుగుదేశం కార్యకర్తలంతా ఒక కుటుంబమని, ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే బాధ్యత తమదేనని లోకేష్ పేర్కొన్నారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి 60 కుటుంబాలు

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన యువనేత లోకేష్**

నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం లోని వైసీపీ కి చెందిన 60 కీలక కుటుంబాలు యువనేత లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే ఆనం రామనారాయణారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం యువగళం క్యాంపు సైట్ లో శుక్రవారం ఈ చేరికలు జరిగాయి. యువనేత లోకేష్ 60 వైసీపీ కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికి, అభినందించారు. వైసీపీ అరాచక పాలన అంతం చేయడానికి కృషి చేసి, నియోజకవర్గంలో పసుపు జెండాను ఎగరేయాలని కోరారు. టీడీపీ లో చేరిన వారిలో అప్పారావుపాలెం సర్పంచ్ సోమకుమారి, ఎంపిటిసి జనార్ధన్, వైసీపీ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు రామకృష్ణ, బాషా, మల్లిఖార్జునరెడ్డి, శశిధర్, కొండారెడ్డి, మల్లిఖార్జున, కృష్ణారెడ్డి, రత్నం, జి.ప్రసాద్, ఎన్.పెంచల్ నాయుడు, దినేష్, శ్రీధర్, ఎస్. శ్రీను, కిలారి.వెంకటేశ్వర్లు ఉన్నారు. నెల్లూరు జిల్లా టీడీపీ నేతలు పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలను అభినందించారు.









చైతన్యరథం

# వైసిపి నేతలు అక్రమ కేసులతో వేధిస్తున్నారు!

### లోకేష్ ఎదుట పడమటి కమ్మంపాడు

## దళిత సర్పంచి కత్తి లావణ్య ఆవేదన

నేను గ్రామ సర్పంచ్‌గా గెలిచిన నాటి నుండి వైసీపీ నేతలు వేధిస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గం పడమటి కమ్మంపాడు సర్పంచ్ కత్తి లావణ్య ఆవేదన వ్యక్తంచేశారు. అనంతసాగరం శివారు క్యాంప్ లో యువనేత లోకేష్‌ను కలిసిన లావణ్య వైసిపి నేతలనుంచి ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు.మా ఇంట్లో ఆడ,మగ అనే తేడా లేకుండా అందరిపై వైసీపీ నాయకులు అక్రమ కేసులు పెట్టించారు. మా గ్రామంలో 7లక్షలు ఖర్చుపెట్టివాటర్ ట్యాంకర్ ఏర్పాటుచేశాను. ఆ బిల్లులు రాకుండా అధికారుల వద్దకు వెళ్లి అడ్డుకుంటున్నారు. నాకు మద్దతుగా నిలిచిన వారికి సంక్షేమ పథకాలు తొలగించడం, ఉపాధి హామీకి వెళ్లినా మస్టరు వేయకుండా వారిని కూడా ఇబ్బందులు పెడుతున్నారు. మా గ్రామంలో ఇసుక రీచ్ ఉంది. అనుమతి ఇచ్చిన దానికంటే అధికంగా జేసీబీలతో తోడేస్తున్నారు. ఇష్టారీతిన గ్రావెల్ కూడా తోలుతున్నారు. దీంతో గ్రామాల్లో ప్రమాదాలు జరగడంతో పాటు, రోడ్లు కూడా పాడైపోయాయి. దీన్ని ప్రశ్నించినందుకు నా భర్తపై కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని వాపోయింది. తెలుగుదేశం పార్టీ మీకు అండగా నిలుస్తుంది. ధైర్యంగా ఉండాలని లోకేష్ భరోసా ఇచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చాక దళిత సర్పంచ్ ను వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సోమశిల ప్రాజెక్టును సైకో ధ్వంసం చేశాడు

### ఎమ్మెల్యే ఆనం రాంనారాయణరెడ్డి ఫైర్

సోమశిల ప్రాజెక్టు ను సైకో ధ్వంసం చేశాడు, సోమశిల ఉత్తర కాలువను నాశనం చేసాడు. అందుకే సైకో పోవాలి... సైకిల్ రావాలని కోరుకుంటున్నట్లు ఆనం రాంనారాయణ రెడ్డి పేర్కొన్నారు. అనంతసాగరంలో జరిగిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వం మాఫియా మయమైంది, జగన్ అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోనే నేను ఈ విషయం చెప్పాను. నారా లోకేష్ ప్రజల ఆశీస్సులతో 1600 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకున్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆత్మకూరు లో తట్టెడు మట్టి వెయ్యలేదు. ఇక్కడ ప్రజలకు ఇసుక దొరకకుండా చేసి వైసిపి నేతలు ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. సోమశిల ప్రాజెక్టు డ్యామేజ్ అయితే మరమ్మత్తుల కోసం వైసిపి ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదు. రైల్వే లైన్, ప్రభుత్వ ఆసుపత్రి అన్ని వైసిపి ప్రభుత్వం లో నిర్లక్ష్యానికి గురయ్యాయి. రాబోయేది టిడిపి ప్రభుత్వమే, సిఎం కాబోయేది చంద్రబాబు, యువతకు భవిష్యత్తు ఇచ్చేది లోకేష్. ఆత్మకూరు ని అభివృద్ధి చేయబోయేది టిడిపి. ఆత్మకూరు కి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని కోరుతున్నాను. వైసిపి ది విధ్వంసకర ప్రభుత్వం. కొత్తవి కట్టడం వీళ్ళకి చేతకాదు. అందుకే ఇది సైకో ప్రభుత్వం. ప్రభుత్వ భవనాన్ని ప్రభుత్వమే కూల్చేసింది అంటే తన పతనాన్ని తనే కోరుకుంది.
















చైతన్యరథం

# అవి చంద్రబాబు కట్టించిన ఇళ్లే



- ముఖ్యమంత్రివి అవాకులు,చెవాకులు
- పేదోడి సొంతింటి కలను నెరవేర్చిన పార్టీ తెలుగుదేశం
- టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు పాడుపెట్టిన సైకో జగన్ రెడ్డి
- పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనందబాబు స్పష్టీకరణ

చంద్రబాబునాయుడి హయాంలో ఎన్టీఆర్ గృహకల్ప, కేంద్రం ప్రకటించిన ఆవాస్ యోజన పథకం ద్వారా కట్టిన టిడ్కో ఇళ్లను తానే కట్టించినట్లుగా వాటిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించటమే కాకుండా, ఆ కార్యక్రమంలో ఆవాకులు చవాకులు పేలారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనందబాబు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఎదుట ఆందోళన చేపట్టిన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడి పేదలకు ఇళ్లు ఇచ్చే మనస్సు ఉందా అని జగన్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎన్నికల నాటికి చంద్రబాబు 2,62,560 పూర్తిచేసి ఇస్తే, వాటిని పేదలకు ఇవ్వకుండా పాడుపెట్టి నాలుగేళ్ల తరువాత పేదల ఇళ్ళ గురించి జగన్ రెడ్డి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. పాదయాత్ర సమయంలో టిడ్కో గృహాల మీద రుణం తీసుకుంటే దానికి 30 ఏళ్లు ఈఎంఐలు కట్టాలని, నేను అధికారంలోకి వస్తే ఉచితంగా పంపిణీ చేస్తానని మోసపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని జగన్‌రెడ్డి పాడుపెట్టారన్నారు.

చంద్రబాబునాయుడు పూర్తి చేసిన 2,62,560 టిడ్కో ఇళ్లను పంపిణీ చేయకుండా సైకో మనస్తత్వంతో వాటిని మూలన పడేశారు.

ఎన్టీఆర్ పేరు మీద రూరల్ హౌసింగ్ కింద 7,56 లక్షల గృహాలను నిర్మించాం. పట్టణ ప్రాంతాలలో పీఎంఏవై ద్వారా 2,60 లక్షల ఇళ్లు నిర్మించాం. మొత్తం 12 లక్షల 56 వేల ఇళ్లను నిర్మించి ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడుదే. వివిధ దశల్లో ఇంకో 18లక్షలు ఉన్నాయి. మొత్తంగా 30లక్షలు ఇళ్లు నిర్మాణం చేయాలనేది అప్పట్లో చంద్రబాబు సంకల్పమని ఆనందబాబు చెప్పారు. వాస్తవాలు ఇలా ఉంటే ఈ రోజు ఎన్నికలు ముందు హడావుడి జగన్‌రెడ్డి హడావుడి చేస్తున్నారని విమర్శించారు. అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి ఒక అలవాటుగా మారిందన్నారు. టిడ్కో గృహాలపై రుణం ఉన్న విషయం చెప్పకుండా పంపిణీ చేస్తాననడం సిగ్గుచేటన్నారు.

పేదవాడికి కూడు, గుడ్డ, నీడ గురించి ఆలోచించిన పార్టీ తెలుగుదేశం. దేశంలో పక్కాగృహాలకు శ్రీకారం చుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. పేదవాడి కలను ఏ విధంగా నేరవేర్చుతాడో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. ఈ రోజు జగనన్న కాలనీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.అసలు జగన్‌రెడ్డి జగనన్న కాలనీలు ఏర్పాటు చేసిందే సంపాదించుకోవడానికే తప్ప ప్రజలకు మేలు చేయడానికి కాదు. తక్కువ రేటు ఉన్న భూములను 4 రెట్లు పెంచి వ్యాపారం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

## సొమ్మొకడిది.. సోకొకడిది

### - మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గుడివాడలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందిస్తున్నామంటూ ఒక కొత్త నాటకానికి ముఖ్యమంత్రి తెరలేపారన్నారు. టిడ్కో గృహాల విషయంలో జగన్‌రెడ్డి వైఖరి చూస్తే సొమ్ము ఒకరిది సొకు ఒకరిది అన్నట్లుందని ఎద్దేవా చేశారు. సొమ్ము టీడీపీది సొకు ఏమో వైసీపీదని రాష్ట్రంలోని ప్రజలు గమనిస్తున్నారన్నారు. టీడీపీ కట్టిన ఇళ్లకు కేవలం రంగులు వేసుకొని నాటకానికి తేరలేపారన్నారు. టీడీపీ హయాంలో కట్టిన  గృహాలకు శంకుస్థాపన చేయడం ముఖ్యమంత్రికి సిగ్గనిపించటం లేదా అని ప్రశ్నించారు. టీడీపీ కట్టిన ఇళ్లకు వాటర్, కరెంట్, డ్రైనేజీ సౌకర్యం ఇస్తే పేదవారి సొంత ఇంటి కల నేరవేరేది. మరి ఈ నాలుగేళ్లు మీ ప్రభుత్వం ఏమి చేసింది, గాడిదలు కాచిందా .. సమాధానం చెప్పాలన్నారు. . రాజధాని అమరావతి లో 5 వేలు ఇళ్లను పాడుపెట్టి ఎక్కడో ఆర్ - 5 జోన్ అంటూ ప్రజలను మోసం చేయడానికి తెరలేపారని విమర్శించారు. స్థానికంగా ఉన్న పేదవాళ్లకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా ఎక్కడెక్కడో ఉన్న పేదవారికి ఇవ్వడం దుర్మార్గమన్నారు. జగన్‌రెడ్డి నీ పతనం మొదలైంది, గుర్తుపెటుకో అని డోలా హెచ్చరించారు. ముఖ్యమంత్రి కక్షపూరితంగా



వ్యవహరిస్తున్నాడే తప్ప పేదలకు న్యాయం చేసే ధోరణిలో లేరన్నారు. మోసపు మాటలు, దగా, కుట్రలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఎత్తులు, జిత్తులు ఇంకా పారవన్నారు. నిర్మాణం పూర్తయిన టిడ్కో గృహాలు ప్రారంభించేందుకే నాలుగేళ్లు పట్టిదంటే, నిజంగా పేద వాళ్ల మీద జగన్‌మోహన్ రెడ్డికి ప్రేమఉందా, ఉంటే ఇప్పటికైనా టిడ్కో గృహ సముదాయాలకు అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందిచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుచ్చ విజయ్, కాశీ నవీన్, మహాసేన రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడి ఇంటి కల నేరవేరేది టీడీపీతోనే

### ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి

ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పేద ప్రజల ఇళ్ల నిర్మాణంలో మోసం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు. టీడీపీ హయాంలో  12.60 లక్షల ఇళ్లను నిర్మించిన పంచిన ఘనత చంద్రబాబునాయుడిదేనన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ల విషయంలో రాజకీయాల కు అతీతంగా ఇచ్చామన్నారు. ఈ ప్రభుత్వంలో సైకో జగన్‌రెడ్డి పేదవాడి ఇళ్లపై రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ ముఖ్యమంత్రి దళితులను చిన్న చూపు చూసే వ్యక్తి అన్నారు. టీడీపీ హయాంలో పక్కాగృహాలకు దళితులకు రూ. 2.50 లక్షల ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. జగన్ రెడ్డే అసలైన  దళిత ద్రోహి అన్నారు. ఆగిపోయిన టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందిచాలని వైసీపీ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డోలా డిమాండ్ చేశారు.

పార్టీ పాటలు

# ప్రాధాన్యతా రంగాన్ని పాడుపెట్టిన ప్రభుత్వం!





జగన్మోహన్ రెడ్డి పరి పాలనలో అత్యంత నిర్లక్ష్యానికి,నిరాదరణకు గురైన రంగం వుందంటే అది వ్యవసాయమే.ప్రధానంగా వ్యవసాయానికి ఊతమిచ్చేసాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నడూ లేనంత నిర్లక్ష్యం వహించింది.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు వున్నాయన్నసోయి కూడా లేదు వైసీపీ ప్రభుత్వానికి.అత్యంత ప్రాధాన్యత వున్న సాగునీటి రంగాన్ని,రైతాంగం శ్రేయస్సును విస్మరించి సాగునీటి రంగాన్నిఅటకెక్కించారు.సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని గొప్పగా ప్రకటనలు ఇస్తున్న ప్రభుత్వం, కోట్లాది మంది రైతాంగానికి అవసరమయిన సాగునీటి రంగాన్ని ఎందుకు గాలికి వదిలేశారో రాష్ట్ర రైతాంగానికి చెప్పవలసిన భాధ్యత వుంది.ఎన్ని పధకాలు అమలు చేసినా వ్యవసాయం లాభసాటి కానంతవరకు రాష్ట్ర సమగ్రాభివృద్ధి అసాధ్యం. పధకోత్సవంతో ప్రాజెక్టులకు పంగనామాలు పెట్టడం సమర్ధనీయం కాదు.పాదయాత్రలో రైతాంగానికి జల కధలు వినిపించి అధికారంలోకి వచ్చాక సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేశారని రైతులు ఆవేదన చెందుతున్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాల్లో భాగంగా చెప్పిన జలయజ్ఞం ఒక్కడుగు ముందుకు పడలేదు.పోలవరం, పట్టిసీమ, గాలేరు నగరి, హంద్రీ నీవా, వెలిగొండ, పురుషోత్తపట్నం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయడమే జలయజ్ఞం లక్ష్యం అని గొప్పలు చెప్పారు జగన్ రెడ్డి. కానీ ఏ ఒక్క దశ కూడా ముందుకు సాగలేదు.నీటి పారుదల శాఖ యంత్రాంగానికి, ఆ శాఖ మంత్రికి అసలు పనే లేకుండా పోయింది. దీంతో ఆ మంత్రి తన పని వదిలేసి ప్రతిపక్షాన్నితిట్టే పనిలో బిజీగా వున్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఒక్క కాలువ తవ్విన,ఒక్క కాలువలో నీరు పారిన సందర్భం లేదు. కర్నాటకలోని తుంగభద్ర ఎగువ భాగాన ఎగువభద్ర ప్రాజెక్టు నిర్మిస్తే భవిష్యత్‌లో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిసినా జగన్ ప్రభుత్వం నోరు మెదపడం లేదు. ఎగువభద్రకు కేంద్ర ప్రభుత్వం ఏకంగా 5,300 కోట్ల రూపాయలు కేటాయించి, జాతీయ హెూదా కల్పించినా జగన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. పైగా ఇది అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు జీవనాధారమైన తుంగభద్ర నికర జలాలకు ఇది గండికొట్టడమే అవుతుంది. తుంగభద్ర జలాశయమే అనంత, కర్నూలు జిల్లాల ప్రజల తాగునీటి ఆధారం. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రాజెక్టులు, గాలేరు- నగరి, హంద్రీ-నీవా, గండి కోట రిజర్వాయర్, వెలుగొండ, చింతల పూడి ఎత్తిపోతల పధకం, వంశధార, తోటపల్లి, ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి, కృష్ణా డెల్టా ఆధునీకరణ, సంగం ఆనకట్ట,సోమశిల,స్వర్ణముఖి, రాయలసీమలోని గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పధకం, ఆర్డీఎస్ వంటి ప్రాజెక్టులను గాలిలో దీపాలు చేసింది జగన్ ప్రభుత్వం. 72 శాతం పూర్తి అయిన పోలవరాన్ని అసమర్ధ నిర్వాహంతో బలి పీటమేక్కించారు. వ్యవసాయానికి ప్రాణాధారమైన సాగునీటి రంగం పై ప్రభుత్వానికి ఎందుకు ఇంత వివక్ష? ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే గుండ్రేవుల రిజర్వాయర్ ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక పట్టించు కోవడంలేదు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చింతలపూడి ఎత్తిపోతల పధకం అంతే పడ కేసింది.ఈ పధకం పూర్తి అయితే రెండు జిల్లాల్లో మెట్ట ప్రాంతంలో 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 మండలాల ప్రజలకు తాగునీరు అందించే అవకాశం వుంది. 70శాతం పూర్తి అయిన వంశదార-నాగావళి అనుసందానం మిగిలిన 30 శాతం పూర్తి చెయ్యలేకపోయింది జగన్ ప్రభుత్వం. వేదవతి, గుండ్రేవుల, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌లు నిధులు లేవు. కరువుపీడిత ప్రాంతాలకు ఉపకరించే వేదవతి ప్రాజెక్టు నుంచి ప్రతి యేటా 30 నుంచి 40 టీఎంసీల నీరు వృథాగా పోతోంది. ప్రాజెక్టు నిర్మాణానికి రూ.1942 కోట్లు ఖర్చవుతుందని స్వయంగా జగన్ ప్రభుత్వం నిర్ణయించినా రూ.16 కోట్లు మాత్రమే విడుదల చేయడం సిగ్గుచేటు. 20 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యమున్న గుండ్రేవుల ప్రాజెక్టును పూర్తీ చేస్తామని హామీ ఇచ్చినా నాలుగేళ్ళుగా ఒక బొచ్చెడు కాంక్రీట్ కూడా వేయలేదు. దీన్ని పూర్తి చేసివుంటే, కేసీ కెనాల్ ఆయకట్టుకు, కర్నూలు నగర తాగునీటికి ఇబ్బందులు ఉండేవికావు. నాలుగేళ్లుగా రతనాల రాయలసీమను రాళ్ల సీమగా మార్చింది జగన్ ప్రభుత్వం. వర్షాకాలంలో రిజర్వాయర్లన్నీ నీళ్లతో నిండుకుండల్లా వున్నా, వాటిని అనుసంధానించే పిల్లకాల్వలు లేక సాగుకు నీళ్లు అందివ్వలేని పరిస్థితి దాపురించింది. గండికోట రిజర్వాయర్‌లో 26 టీఎంసీల నీరు నిల్వవున్నా పిల్లకాల్వలు లేక ఈ ప్రాంతం ఎండమావిలా గోచరిస్తూ వుంది. పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని 11 ముంపు గ్రామాలకు ప్రభుత్వం ఇస్తామన్న ఆర్‌ఆర్ ప్యాకేజీ కూడా ఇవ్వకపోవడం దారుణం. నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు,16 లక్షల ప్రజానీకానికి తాగునీరు అందించడమే కాకుండా 32 మండలాలను సస్యశ్యామలం చేయాలన్నదే వెలిగొండ ప్రాజెక్టు ఉద్దేశం. మొదటి సొరంగం పూర్తయినా, రెండో సొరంగం ఇంకా 2.5 కిలోమీటర్ల పని ఆగిపోయింది. అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తానని చెప్పిన జగన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో ఒక్క తట్ట మట్టి తీయలేదు. రాయలసీమలో కాలువలు ఉన్నాయి తప్ప కాలువల్లో నీరు వుండేది కాదు. తెలుగుదేశం ప్రభుత్వం పట్టిసీమ పూర్తి చేసి కృష్ణా డెల్టాకు వున్న కేటాయింపులను పోతిరెడ్డి పాడు ద్వారా రాయలసీమకు మళ్లించిన తరువాతనే ఆ కాలువల్లో నీరు పారింది.అనంతపురంలో బుక్కపట్నం చెరువు,కర్నూలు ముచ్చు మర్రి,గోరకల్లు,అవుకు సొరంగం,వరకు గండికోట చిత్రావతి ఎత్తి పోతల పధకం ద్వారా పులివెందులకు నీరివ్వడం జరిగింది.కృష్ణానీటిని శ్రీశైలం నుండి పోతిరెడ్డి పాడుహెడ్ రెగ్యులేటర్ ద్వారా అనంతపురం, కడప, చిత్తూరు, ప్రాంతాలకు హంద్రీ-నీవా,గాలేరు నగరు కాలువలకు నీటిని తరలించి రాయలసీమ రైతాంగాన్ని ఆదుకొన్నది గత తెలుగుదేశం ప్రభుత్వం. గొల్లపల్లి, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి జలాశయాలకు నీటిని తరలించడం జరిగింది. ధర్మవరం చెరువు,కొత్త చెరువు, రాప్తాడు పెద్ద చెరువులను నీటితో నింపింది గత ప్రభుత్వం. వందల కిలోమీటర్లు మేర కాలువల్లో నీరు ప్రవహించింది.ఏళ్ల తరబడి సాగుకు దూరమైన సీమ పొలాల్లో సిరులు పండాయి. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనాలోచిత, అసమర్ధ నిర్వాహాకాలు మూలంగా సాగునీటి రంగం పూర్తిగా కుదేలు అయింది. సాగునీటి రంగానికి నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన వ్యయం ఎంత అంటే రూ 8,982.02 కోట్లు మాత్రమే. గత తెలుగుదేశం ప్రభుత్వం ఏడాదికి రూ 13,849 కోట్లు ఖర్చు చేస్తే,జగన్ ప్రభుత్వం ఏడాదికి రూ 2,245.50 మాత్రమే ఖర్చు చేశారు.గతప్రభుత్వం సాగునీటి రంగానికి ఒక్క ఏడాదిలో ఖర్చుపెట్టినంత కూడా వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఖర్చు చెయ్యలేదంటే. ఈ ప్రభుత్వం సాగునీటి రంగం పై ఎంత వివక్ష చూపిస్తుందో అర్ధం చేసుకోవచ్చు. పైగా తమది రైతు పక్షపాత ప్రభుత్వంగా చెప్పుకొంటూ రైతులను బురిడీ కొట్టిస్తున్నారు.

## సైకో పోవాలి- సంక్షేమ సారధి చంద్రన్న రావాలి: జీ.వీ ఆంజనేయులు



తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శుక్రవారం నూజెండ్ల మండలంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గ టీడిపి ఇన్చార్జి, పల్నాడు జిల్లా టీడిపి అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల టీడిపి అధ్యక్షులు మీసాల మురలీ కృష్ణ యాదవ్ అధ్యక్షతన సైకో పోవాలి సంక్షేమ సారథి చంద్రన్న రావాలంటూ కార్యకర్తల నినాదాలు చేశారు. యాత్రలో మహిళలు, యువకులు, వృద్ధులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జి.వి.ఆంజనేయులుకి సంఘీభావం తెలిపారు. ప్రతి ఇంటిలోని మహిళా ఘన స్వాగతం పలుకుతూ మంగళ హారతులతో మీరు గెలవాలి వినుకొండ అభివృద్ధి జరగాలని కోరారు.

చైతన్యరథం



# నాని అంటే

## నా = నా కేంటి ని = నీకేంటి

# బందర్ గజదొంగ

### ఇళ్ల పట్టాల పేరుతో రూ.40 కోట్ల దందా

నియోజకవర్గంలోని పేదలకు ఇచ్చే ఇళ్ల పట్టాల విషయంలో కూడా  పేర్ని నాని భూదందాను కొనసాగించాడు. ఎకరా రూ.3 లక్షలు ఉండే భూమిని కొన్నిచోట్ల రూ.13 లక్షలకు. మరికొన్నిచోట్ల రూ.42 లక్షలకు కూడా విక్రయించారు. తన బినామీలతో కొన్నిచోట్ల ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు జరిపించి పెద్ద మొత్తంలో స్వాహా చేశాదు. మరికొన్ని చోట్ల రైతుల ఖాతాల్లో డబ్బులు వేయించుకుని వాటిని తన ఖాతాలోకి మళ్లించుకున్నారు. ఈ విధంగా 40 కోట్ల రూపాయలకు పైగా వెనకేసుకున్నాడు.

### చేపల చెరువులకు పేర్ని ట్యాక్స్

నియోజకవర్గంలో చేపల చెరువు సాగు చేయాలంటే ఒక్కో చెరువుకు రూ.30 లక్షల చొప్పున పేర్ని ట్యాక్స్ చెల్లించాల్సిందే. మచిలీపట్నానికి 4 కి.మీ. దూరంలో ఉన్న గారాలదిబ్బ, బందరుకోటతోపాటు తుమ్మలపాలెంలో ప్రభుత్వ భూముల్లో సైతం చేపల చెరువులు ఏర్పాట్లు చేసి ఒక్కొక్కరి నుంచి రూ.50 లక్షలకు పైగా దండుకున్నారు. తుమ్మలపాలెం పంచాయతీలో 70 ఎకరాల భూమిని రొయ్యల చెరువుగా మార్చి రూ.10 కోట్ల మేర వెనకేసుకున్నారు.

### గోడౌన్ల వ్యాపారం

ప్రస్తుతం పెడన, బందరు నియోజకవర్గాల్లో ఉన్న గోడౌన్లలో అత్యధిక శాతం పేర్ని నానివే. వీటిలో కొన్నింటిని అవినీతి సంపాదనతో నిర్మించారు. మరికొన్నింటిని యాజమాన్యాన్ని బెదిరించి, వేధించి తన పేరు మీదకు మార్పించుకున్నారు.

### మంత్రి దండుపాళ్యం ముఠా ఇదే

మచిలీపట్నంలో భూదందాలు, సెటిల్‌మెంట్లు, మాఫియా కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక దండుపాళ్యం బ్యాచ్‌ని పేర్ని నాని నియమించుకున్నాడు. అందులో ప్రభుత్వ అధికారులు కూడా ఉండటం విశేషం.



### ఇల్లూరి ఝాన్సీ

ఈమె వైసీపీ నాయకురాలు కాదు..పేర్ని నాని మరదలు. పోలీసుల నుంచి కూడా డబ్బులు వసూలు చేస్తూ మచిలీపట్నంలో మూడు అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేశారు. కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేయడంలో దిట్ట. శారదా నగర్‌లోని కాలేఖాన్‌పేట పరిధిలో 100 ఎకరాల అసైన్డ్ భూములను చేపల చెరువుగా మార్చడంలో కీలకపాత్ర పోషించారు.

### ఎంపీడీవో సూర్యనారాయణ

అవినీతి కేసులో సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు వచ్చినా వాటిని తొక్కిపెట్టి ఇతన్ని పేర్ని నాని అందలమెక్కించారు. డ్వాక్రా మహిళలను లైంగికంగా వేధిస్తూ అనేక కేసుల్లో ఇరుక్కున్నారు.

### మద్దాల గిరీష్

బంగారం షాపుల నుంచి డబ్బులు వసూలు చేయడం, రెవెన్యూ అధికారులకు. పోలీసులకు టార్గెట్లు పెట్టి సూట్‌కేసులు సిద్ధం చేయించడం ఇతని బాధ్యత. నియోజకవర్గంలో ఎవరైనా పేర్ని బాగోతాలు బయట పెడితే సాయంత్రంకల్లా వారిపై అక్రమ కేసులు బనాయిస్తుంటారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్నప్పటికీ అన్నింటినీ మాఫీ చేయించి జైలు నుంచి బయటకు తీసుకొచ్చి ఈ దందాలు చేయిస్తున్నారు.  మర్రా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ భూ దందాలు, సెటిల్‌మెంట్ల ద్వారా పేర్ని నాని సంపాదించిన అక్రమ సంపాదనతో వివిధ ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేయటం ఇతని పని. మచిలీ పట్నం మునిసిపాలిటీలో ఏ ఫైలు కదలాలన్నా ఇతనికి కప్పం కట్టాల్సిందే.

(మిగతా వివరాలు 11వ పేజీలో)



చైతన్యరథం

# బందర్ గజదొంగ

## అవినీతి తిమింగలం పేర్ని



### శొంఠి ఫరీదు

ఇతను వైసీపీ సర్పంచ్ భర్త. ఉంటూ చెయ్యని నేరాలు. ఘోరాలు లేవు. నియోజకవర్గంలో ఖాళీ భూములు ఎక్కడున్నాయో వివరాలు సేకరించి పేర్నినాని చెవిలో వేస్తుంటాడు. ఇక ఆ తరువాత వాటిని ఎలా స్వాధీనం చేసుకోవాలనే కుట్రకు తెర లేస్తుంది. నానీ బినామీ ఆస్తులు ఎక్కువ శాతం ఇతని పేరునే ఉన్నాయి.

### సాయి ఫణికుమార్

ప్రకాశం జిల్లాలో గ్రానైట్ వ్యాపారం చేస్తుంటాడు. అక్కడ గనుల యజమానులను బెదిరించి మైనింగ్ లీజులు పొంది వాటిని ఇతని పేరుమీద నిర్వహిస్తుంటాడు.

లంకా వెంకటేశ్వరరావు.మాజీ జెడ్పీటీసీ : నూతన పద్ధతుల్లో మాఫియా సామ్రాజ్యానికి వ్యూహాలు రూపొందించి అమలు చేయడంలో దిట్ట. ఏడాది కాలంలో అక్రమంగా 4 లక్షల టన్నుల బుసకను తవ్వి కోట్ల రూపాయలు వెనకేశారు. ఇంకా ఈ బృందంలో బొర్రా విఠల్, చిటికెల నాగేశ్వరరావు (కౌన్సిలర్), యర్రా శ్రీను (వైసీపీ నాయకుడు), తోట వాసు (మాజీ ఎంపీపీ), కోసూరు వెంకట్రామయ్య (వైసీపీ నాయకుడు), అల్లాడి శ్రీనివాసరావు (ఉద్యోగి), మాగంటి జనార్ధనరావు, అనిశెట్టి రాంబాబు, జంపాన సుబ్రహ్మణ్యం, సునీల్‌బాబు (ఎమ్మార్వో), రాజులపాటి వెంకటేశ్వరరావు కూడా ముఖ్యులే.



12 కోట్లు విలువైన బంగ్లా



పేర్ని కిట్టు వాచీలు 60 లక్షలపై మాటే



రెండు కోట్లు విలువైన కారు

## పేర్ని నాని అక్రమంగా, భయపెట్టి బినామీ పేర్లతో ఆక్రమించుకున్న ఆస్తుల వివరాలు..

- మచిలీపట్టణం విజయవాడ రోడ్‌లోని తమ్మన వారి సత్రం 1000 గజాల స్థలాన్ని ఆక్రమించుకున్నారు.
- మచిలీపట్టణం బైపాస్ రోడ్ లోని రిలయన్స్ స్థలం ప్రక్కన కోట జయరాం పేరుతో 1.5 ఎకరా ఆక్రమణ
- ప్రకాశం జిల్లాలో గ్రానైట్ క్వారీ ఆక్రమణ
- బైపాస్ రోడ్ అక్షర పబ్లిక్ స్కూల్ ప్రక్కన రంగనాయక స్వామి గుడి స్థలం బినామీతో పేరుతో లీజ్ కు తీసుకుని అందులో 10 ఎకరాలు అక్రమంగా సొంతం చేసుకున్నాడు.
- నోబెల్ ఛార్జ్ ప్రక్కన వున్న పార్క్ స్థలం 1500 గజాలు ఆక్రమించారు.
- వినాయక నగర్ ఆర్టీసీ కాలనీలో 2000 గజాల పార్క్ స్థలం అక్రమంగా ఆక్రమించుకున్నాడు.
- భాస్కర పురం సాయిబాబా గుడి ఎదురుగ వున్న ప్రభుత్వ స్థలం ఆక్రమణ.
- కొత్త బైపాస్ రోడ్ లోని వాసవి నగర్ పూర్తిగా బినామీ పేర్లతో సొంతం చేసుకున్నాడు.
- మినర్వా థియేటర్ ప్రక్కన వున్న ఫైర్ డిపార్ట్మెంట్‌కు చెందిన 150 గజాలు ఆక్రమణ
- పేర్ని నాని మంత్రి అయినా తరువాత అక్రమంగా. భయపెట్టి సొంతం చేసుకున్న ఆస్తుల వివరాలు..
- జిలగలగండి, మాజేరు వద్ద ఎండకుదురులో 35 ఎకరాల చేపల చెరువులు భూమిని బినామీలపేరుమీద రిజిస్టర్ చేసుకున్నారు
- విజయవాడ లలిత జ్యువలరీ పైన ఫ్లోర్ ను రిజిస్టర్ చేసుకోవడం జరిగింది
- ప్రకాశం జిల్లా గొట్టిపాటి రవికి చెందిన గ్రానైట్ క్వారీని అధికారాన్ని అడ్డు పెట్టుకుని సొంతం చేసుకున్నాడు
- మహబూబ్ నగర్లో 100 ఎకరాలు కొన్నాడు
- విజయనగరంలో అక్రమ ఆస్తులు పొందాడు
- చిన్నాపురం గురువులో 20 ఎకరాలు చేపల చెరువులు కొన్నాడు
- కృష్ణ యూనివర్సిటీ గొడ్ల రేవు గట్టు దగ్గర 20 ఎకరాలు రిజిస్టర్ చేసుకున్నాడు.
- హైద్రాబాదులో 11 మిఠాయి షాప్‌లు
- శ్రీకాకుళం కాన్ కాస్ట్ ఐరన్ ఓర్‌ను అక్రమంగా దక్కించు కున్నాడు
- బైపాస్ లో మౌనిక టవర్స్ ప్రక్కన 2000 గజాలు అక్రమంగా భయపెట్టి రిజిస్టర్ చేసుకున్నాడు
- పెడన బైపాస్ రోడ్ లో కల్యాణమండపం దగ్గర 4 ఎకరాలు రిజిస్టర్ చేసుకున్నాడు
- కృత్తివెన్నులో 300 ఎకరాలు బినామీపేర్లతో కొనడం జరిగింది.

చైతన్యరథం

# ఆదాయం, అప్పులు, ఆర్థిక తిప్పలపై ఎప్పుడైనా చర్చకు సిద్ధం

- బహిరంగ చర్చకు రమ్మంటే ముఖ్యమంత్రి ఎందుకు పారిపోతున్నారు?
- యనమల రామకృష్ణుడు



ముఖ్యమంత్రి బహిరంగ చర్చకు వస్తే.. మేం సిద్ధమని గతంలోనే చెప్పాం. దానికి కట్టుబడి ఉన్నాం. చర్చకు రమ్మని అడిగినా ముఖ్యమంత్రి ఎం దుకు బయటకు రావడం లేదు? ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చి అడ్డగోలుగా అబద్దాలు చెప్పి వెళ్లి పోవడం కాదు.. దమ్ముంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చకు రావాలని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు. రాష్టానికి వచ్చే ఆదాయం అంతా అప్పుల ద్వారానే అని శుక్రవారం ఒక ప్రకటనలో యనమల విమర్శించారు. టీడీపీ హయాంలో పెట్టుబడులు, పరిశ్రమల రాకతో ఆదాయం సమ కూరితే, ప్రస్తుతం అప్పులపైనే ఆధారపడాల్సి వస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విభజన సమస్యలు వెంటాడు తున్నప్పటికీ ఐదేళ్లలో చేసిన అప్పు రూ.1.86 లక్షల కోట్లు మాత్రమే. జగన్ రెడ్డి నాలుగేళ్లలో చేసిన అప్పు రూ.7లక్షల కోట్లు. టీడీపీ ఐదేళ్లలో రూ.3లక్షల కోట్లు సంక్షేమానికి ఖర్చు చేశాం. పోల వరం 72 శాతం పూర్తిచేశాం. పట్టిసీమ సహా 32 సాగునీటి ప్రాజెక్టులు చేపట్టాం. నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టాం. అమరావతిలో రూ.2లక్షల కోట్ల సంపద సృష్టించాం. కానీ.. ప్రస్తుతం జగన్ రెడ్డి ఏం చేస్తున్నారు. రోజూ ఆర్బీఐ ముందు అప్పుల కోసం మోకరిల్లి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు. ఎర్రచందనం, ఇసుక, మద్యం, గంజాయి, డ్రగ్స్ తో రాష్ట్రాన్ని లూటీ చేయడం వాస్తవం కాదా? చివరికి మద్యం అమ్మకాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్న దిక్కుమాలిన పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. చెత్త పన్ను, ఆస్తి పన్ను, మరుగు దొడ్ల పన్నులతో ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వైసీపీ నాయకుల ఆదాయం 200 రెట్లు పెరుగుతూ ఉంటే రాష్ట్ర ప్రజల ఆదాయం మాత్రం తరుగుతూ ఉంది. రాష్ట్రంలో సహజవనరులు లూటీ అవుతున్నాయి. పరిశ్రమలు జగన్‌రెడ్డి అనుచరులకు, ఆయన బంధువులు, కుటుంబ సభ్యుల పరం అవుతు న్నాయి. అయినా.. గత ప్రభుత్వంపై నిందలేయడానికి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహా ముఖ్యమంత్రికి బుద్ధి ఉండాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని, ఆదాయం పెరిగిందని, గతంలో కంటే అప్పులు తగ్గాయనే నమ్మ కం ఉంటే.. జగన్ రెడ్డి చర్చకు రావాలి. అంతేగానీ, చర్చకు రావాలని చెప్పి తప్పించుకోవడం మానుకోవాలి. రాష్ట్రంలో ఆర్థిక అత్యవసరపరిస్థితి విధించే పరిస్థితులు నెలకొన్నాయి. ఏ రాష్ట్రానికైన ఆర్థిక క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం. కానీ, జగన్ రెడ్డి ప్రభుత్వంకు ఆర్థిక క్రమశిక్షణ అనే మాటకు అర్థం కూడా తెలియదని యనమల విమర్శించారు.

## బాలుడి సజీవ దహనంపై చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి



అమరావతి: బాపట్ల జిల్లా ఉప్పలవారి పాలెంలో 10 వ తరగతి విద్యార్థి అమర్నాథ్ సజీవ దహనం పై టీడీపీ అధినేత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన సోదరిని వేధిస్తున్నారని ప్రశ్నించిన కారణం గా బాలుడిని హత్య చేయడం దారుణమని ఆయన అన్నారు. మహిళలను వేధించే వారిపట్ల పోలీసుల మెతక వైఖరి నేటి ఈ దారుణానికి కారణం అని చంద్రబాబు నాయుడు అన్నారు. స్కూల్ కు వెళ్ళే బాలుడి ప్రాణాలు తీసిన హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులు, మహిళలు, పిల్లల పై రోజుకో అఘాయిత్యం జరుగుతుంటే శాంతి భద్రతలు బాగున్నాయి అని ప్రభుత్వం చెప్పడం సిగ్గుమాలిన చర్య అని చంద్రబాబు నాయుడు మండి పడ్డారు. ఈఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందని చంద్రబాబు అన్నారు. నిందితులను శిక్షించడం తో పాటు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు.

### ఆత్మీయుని అంత్యక్రియలకు వెళ్లి

## విద్యుత్ షాక్‌తో చనిపోవటం బాధాకరం

- నారా చంద్రబాబు నాయుడు



"కుప్పం మండలం తంబిగానిపల్లె గ్రామంలో విద్యుదాఘాతంతో ముగ్గురు మృతి చెందటం బాధాకరం. తమ ఆత్మీయుని అంత్యక్రియలకు వెళ్లిన వారు చనిపోవటం మనసును తీవ్రంగా కలిచి వేసింది. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. శ్మశానంలో కరెంటు వైర్లు వేలాడుతూ ఉండటం వల్లే ప్రమాదం జరిగింది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి." అని అధినేత చంద్రబాబునాయుడు కోరారు.

### ఇది ముమ్మాటికీ

## ప్రభుత్వ హత్యే

### ఘటనకు ముఖ్యమంత్రిదే బాధ్యత

### రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



బాబాయ్‌ని గొడ్డలి వేటుకు బలిచేసిన జగన్‌మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్న వైసీపీ నేతలు దారుణా లకు తెగబడుతున్నారని రేపల్లె టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విమర్శించారు.పట్టపగలే విద్యార్థిపై పెట్రోల్ పోసి తగలబెట్టారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంత లా దిగజారాయో అర్థం చేసుకోవచ్చునని ఒక ప్రకటన లో అనగాని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఉప్పలవారి పాలెం గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి అమ ర్నాథ్‌పై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డారు. తన సోద రిని ఎందుకు వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు విద్యార్థిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. తీవ్ర గాయాలైన విద్యార్థి మృతి చెందాడు. నేరస్థుల పట్ల జగన్‌రెడ్డి ఉదాశీన వైఖరే ఇంతటి దారుణాలకు కారణం. నేరగాళ్ల రాజ్యంలో దారు ణాలు పెరుగున్నాయే కానీ ప్రజలకు రక్షణ ఉండటం లేదు.బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు నేరం చేసిన అధికార వైసీపీ నేతలకే వత్తాసు పలుకడం బాధా కరం. విద్యార్థి మృతి ఘటనకు ముఖ్యమంత్రే బాధ్యత వహించాలి. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అనగాని డిమాండ్ చేశారు.

చైతన్యరథం

### వైసీపీ నేతల భూకబ్జాలు, దోపిడీ, ఆస్తులలూటీ బాగోతం బయటపడుతుందనే

# సొంతపార్టీ ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్‌పై నోరెత్తటం లేదు

- కిడ్నాప్ ఉదంతంపై సమగ్ర దర్యాప్తు జరిపించి దోషుల్ని శిక్షించే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రికి ఉన్నాయా?
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



తమదారికి రాని వారిని బెదిరించి, భయపెట్టేందుకు గతంలో విజయసాయిరెడ్డి, మంత్రులు, వైసీపీఎమ్మెల్యేలు తయారుచేసిన కిడ్నాప్ ముఠాలే నిన్న వైసీపీ ఎంపీ కుటుంబసభ్యుల్ని కిడ్నాప్ చేశాయని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సొంతపార్టీ ఎంపీ కుటుంబాన్ని కాపాడలేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని, ప్రజలనేం కాపాడతారని ప్రశ్నించారు. వైసీపీ ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారంపై, సొంతపార్టీ నేతల దోపిడీలు, భూకబ్జాలపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించి, దోషుల్ని శిక్షించే దమ్ము, ధైర్యం సీఎం జగన్మోహన్ రెడ్డికి ఉన్నాయా అని సవాల్ చేస్తున్నాం. విశాఖపట్నంలో నిన్నజరిగిన వైసీపీఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారం రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది. కేంద్రహోంమంత్రి అమిత్ షా పర్యటన ముగిసిన గంటలవ్యవధిలోనే కిడ్నాప్ జరగడం సర్వత్రా చర్చనీయాంశమైంది. అధికారపార్టీ ఎంపీ కుమారుడు, భార్య, ఆయన వ్యాపార వ్యవహారాలు చూసే ఆడిటర్‌ను కిడ్నాప్ చేశారు. నగదు, బంగారం తీసుకొనికూడా వారినివదలకుండా కిడ్నాపర్లు మరింత డబ్బు డిమాండ్ చేశారు. వైసీపీ ఎంపీ కుటుంబసభ్యుల్ని చంద్రబాబు తీసుకొచ్చిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానమే కాపాడింది. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లన్నింటినీ అనుసంధానం చేస్తూ టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సాంకేతికతే విశాఖ వైసీపీ ఎంపీ సత్యనారాయణ కుటుంబాన్ని కాపాడిందని బొండా అన్నారు.గతంలో వైసీపీ ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్‌గా విశాఖపట్నంలో విజయసాయి సాగించిన భూ కబ్జాలు, దోపిడీలు, ప్రజలఆస్తుల లూటీ అంతాఇంతాకాదు. విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ, వై.వీ.సుబ్బారెడ్డి, గుడివాడ అమర్నాథ్ లాంటివాళ్లు తమ దోపిడీ కోసం రాబందుల్లా విశాఖపట్నంపై వాలి, ఇష్టానుసారం దోపిడీచేశారు. తమదారికి రాని వారిని బెదిరించడం కోసం వారు తయారుచేసిన కిడ్నాప్ ముఠాలే నిన్న వైసీపీ ఎంపీ కుటుంబ సభ్యుల్ని కిడ్నాప్ చేశాయి. విజయసాయిరెడ్డి, ఉత్తరాంధ్రమంత్రులు పెంచి పోషించిన విషనాగులే సొంతపార్టీ ఎంపీకుటుంబాన్ని కాటేయడానికి ప్రయత్నించాయి. టీడీపీ ప్రభుత్వంలో విశాఖపట్నం మహానగరం, ఉత్తరాంధ్రప్రాంతం ప్రశాంతంగా ఉంటే, జగన్ వచ్చాక దోపిడీలు, దొమ్మీలు, కిడ్నాప్ లకు నిలయంగా మారింది. కొట్టేసిన భూములు, ఆస్తుల పంపకాల్లో విజయసాయిరెడ్డి, విశాఖ ఎంపీ సత్యనారాయణకు తేడాలొచ్చే వ్యవహారం కిడ్నాప్‌ల వరకు వెళ్లిందని బొండా విమర్శించారు. విజయసాయిరెడ్డి నేతృత్వంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు విశాఖపట్నం కేంద్రం గా రూ.40వేలకోట్ల విలువైన భూములుకబ్జాచేశారు. గతంలోనే విజయసాయిరెడ్డికి, స్థానికఎంపీ సత్యనారాయణకు భూముల ఆక్రమణలో అభిప్రాయబేధాలు వచ్చాయి. విజయసాయి ఎంపీసత్యనారాయణ బాగోతం బయటపెడితే, సత్యనారాయణ ఏ2 బాగోతం బయటపెట్టాడు. ఈ విధంగా ఒకరి దుర్మార్గాలు ఒకరు బయటపెట్టుకోవడంతో వారిలో వారికే చెడింది. విజయసాయిని ఉత్తరాంధ్రప్రాంత బాధ్యతలనుంచి తప్పించిన జగన్, ఆ బాధ్యతలు వై.వీ.సుబ్బారెడ్డికి అప్పచెప్పాడు. సుబ్బారెడ్డివచ్చి విజయసాయి, సత్యనారాయణ కొట్టేసినదాంట్లో వాటాఅడగడం, స్థానికమంత్రులు, ఎమ్మెల్యేలు మా సంగతేమిటి అనడంతో వ్యవహారం వేడెక్కింది. వారిలోవారికి పడక, ఎంపీకుటుబసభ్యుల్ని కిడ్నాప్ చేయించేవరకు వెళ్లారు. ఇంతజరిగినా ముఖ్యమంత్రిమాత్రం తనకేమీ తెలియనట్టే నటిస్తున్నారని బొండా విమర్శించారు. సొంతపార్టీ ఎంపీ కుటుంబసభ్యుల్ని కాపాడలేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని, ప్రజలనేం కాపాడతాడని ప్రశ్నిస్తున్నాం. వైసీపీ ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారంపై, తనపార్టీ నేతల దోపిడీలు, భూకబ్జాలపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించి, దోషుల్ని శిక్షించే దమ్ము, ధైర్యం జగన్మోహన్ రెడ్డికి ఉన్నాయా అని బొండా సవాల్ చేశారు. తనకు చిన్న కోడికత్తి గాయమైతే ఎన్.ఐ.ఏతో దర్యాప్తు జరిపించుకుంటున్న ముఖ్యమంత్రి, సొంతపార్టీ ఎంపీ కుటుంబ రక్షణకోసం ఏంచర్యలు తీసుకుంటున్నారు? దసపల్లా భూములు, హయగ్రీవా భూములు, రామానాయుడు స్టూడియో, బేపార్క్, రుషికొండ సహా విశాఖపట్నంలో కొట్టేసిన భూములపై సమగ్రమైన దర్యాప్తుజరిపించి, తప్పుచేసిన వారిని శిక్షించేధైర్యం ముఖ్యమంత్రికి ఉందా అని ప్రశ్నించారు.

## ఉత్తరాంధ్ర ప్రజల్లో భయం

జగన్ విశాఖకు రాకముందే తమ భూములు, ఆస్తులు వైసీపీనేతలు కొట్టేస్తున్నారు... ఇక ఆయన వస్తే తమ ప్రాణాలే ఉండవన్న భయం విశాఖ వాసులు, ఉత్తరాంధ్ర ప్రజల్లోఉంది. ఆ భయంతోనే వారు జగన్ రాకను నిరసిస్తూ బ్యానర్లు కట్టారని బొండా అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఆర్థిక రాజధానిగా విలసిల్లిన విశాఖపట్నం, జగన్మోహన్‌రెడ్డి హయాంలో నేర రాజధానిగా మారిందన్నారు. గూండాలు, రౌడీలు, గంజాయి మాఫియాకు సాగరనగరం అడ్డాగా మారిందని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి త్వరలో విశాఖకు మకాం మారుస్తున్నానని చెప్పగానే అక్కడి జనం వద్దురా బాబూ.. నువ్వు రావద్దు అంటూ బ్యానర్లు కట్టారు. జగన్ విశాఖకు రాకముందే ఇంతదోపిడీ, ఇన్ని అరాచకాలు జరుగుతున్నాయి.. ఆయన వస్తే తమ ప్రాణాలు కూడా ఉండవన్న భయంతోనే ఉత్తరాంధ్రవాసులు జగన్ విశాఖకు రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రప్రజలకు శాంతి, రక్షణలేకుండా పోయిందని టీడీపీ చెప్పినా, మీడియా ఘోషించినా ముఖ్యమంత్రిలో చలనం లేదు. ఇటీవలే ఒక వ్యక్తి తన ఆస్తిని కొట్టేయడానికి సిద్ధమైన జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకంగా సుప్రీంకోర్టునే ఆశ్రయించాడు. వైసీపీగూండాలు, రౌడీలు, అధికారపార్టీ అండతో చెలరేగే దుర్మార్గులు జగన్ ప్రభుత్వంలో తమకేమీకాదని ధీమాతో ఉండబట్టే పట్టపగలే జరగ కూడని దారుణాలు జరుగుతున్నాయి. నడిరోడ్డుపై మహిళల్ని అత్యాచారంచేస్తున్నా, కిడ్నాప్ చేస్తున్నా ప్రభుత్వంలో, ముఖ్యమంత్రిలో చలనంలేకపోవడం నిజంగా ప్రజల దౌర్భాగ్యమని బొండా విమర్శించారు.

## సమగ్ర విచారణ జరిపించాలి

ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారం బయటకు రావాలంటే, ముఖ్యమంత్రి తక్షణమే విశాఖపట్నం కేంద్రంగా తనపార్టీనేతలు సాగించిన భూకబ్జాలు, దోపిడీలపై సమగ్ర విచారణ జరిపించాలని బొండా డిమాండ్ చేశారు. వైసీపీ ఎంపీ కుటుంబ సభ్యులతో పాటు కిడ్నాపైన ఆడిటర్ జీవీ వ్యవహారమేంటి? అతనికి ఎంపీకి ఉన్న సంబంధమేంటని నిలదీశారు. ఆడిటర్ జీవీకి ఎంపీ ఆస్తులకు, జీవీకి ముఖ్యమంత్రికి అవినాభావ సంబంధముంది. ఎంపీ ఆస్తుల్ని జీవీ ఎలా కాపాడుతున్నాడు... ఎంపీ కొట్టేసినభూములు.. ఇతర ఆస్తులు జీవీ పేరుతో ఎన్ని ఉన్నాయనే వివరాలన్నీ ప్రజలకుతెలియాలి. ఈ విషయాలన్నీ బయటకురావాలంటే ముఖ్యమంత్రి తక్షణమే విశాఖ కేంద్రంగా జరిగిన భూదందాలు, కబ్జాలు, దోపిడీలు, కిడ్నాప్ లపై సమగ్రమైన విచారణ జరిపించాలని బొండా డిమాండ్ చేశారు. ఎంపీ సత్యనారాయణ ఒక రూపాయి లీజుతో వేలకోట్ల విలువైన భూముల్ని డెవలప్‌మెంట్‌కు ఎలా తీసుకున్నారు? రౌడీషీటర్ల సాయంతోనే ఆయన వాటిని సాధించారు. దొంగలు దొంగలు ప్రజలఆస్తులు కొట్టేసి, పంచుకునేక్రమంలో వాళ్లలోవాళ్లకు పడకే చివరకు కిడ్నాప్‌ల వరకు వచ్చారు. పోలీస్ వ్యవస్థ ప్రభుత్వ, పాలకుల రాజకీయ కక్ష సాధింపుల్లో బిజీగా ఉండబట్టే, రాష్ట్రంలో కిడ్నాప్ లు, హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయని బొండా అన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం నేరాలు-ఘోరాలు, హత్యలు, అత్యాచారాలు, లూటీలు, దోపిడీల్లో దేశంలోనే తొలిస్థానంలో నిలిచింది. దళితులపై జగన్ హయాంలో జరిగిన దాడులు, రాష్ట్రచరిత్రలో ఎన్నడూ జరగలేదు. దళితులతర్వాత మైనారిటీలు, బీసీలు జగన్ దుర్మార్గాలకు బలైనవారిలో ఉన్నారు.

## కొడాలినాని బతుక్కి అతనిపై చంద్రబాబు పోటీచేయాలా?

చంద్రబాబు కట్టించిన టిడ్కో ఇళ్లను సిగ్గులేకుండా జగన్ ఏముఖం పెట్టుకొని ప్రారంభిస్తున్నాడు? కొడాలి నాని స్థాయికి, అతడిపై చంద్రబాబు పోటీచేయాలా అని బొండా ప్రశ్నించారు. నానిని ఓడించడానికి టీడీపీ సాధారణ కార్యకర్తచాలు. వచ్చేఎన్నికల్లో గుడివాడలో నానీ ఓటమిని అడ్డుకోవడం ఎవరి తరం కాదన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతోపాటు శాంతిభద్రతలు సక్రమంగా, సమర్థవంతంగా అమలయ్యాయన్నారు.
ఫ్రిజనరీ కింద పనిచేస్తున్న పిచ్చికుక్కకు విజనరీ విలువ ఎలా తెలుస్తుంది? వచ్చేఎన్నికల్లో నానీని ఓడించడానికి సాధారణ టీడీపీ కార్యకర్తచాలు. హరిహరాదులు దిగివచ్చినా నానీ ఓటమిని ఆపలేరు. తనకు రాజకీయభిక్ష పెట్టిన చంద్రబాబుని నాని అనే ప్రతిమాట గుడివాడ ప్రజల గుండెల్ని తాకుతోంది. చంద్రబాబు కట్టించిన టిడ్కోఇళ్లను మీ బాబు సొమ్ముతో కట్టించినట్టు సిగ్గులేకుండా ఎలా ప్రారంభిస్తున్నారు? జగన్మోహన్‌రెడ్డి సిగ్గులేకుండా ఏ ముఖంపెట్టుకొని చంద్రబాబు కట్టించినఇళ్లు ప్రారంభించారు? టిడ్కో ఇళ్లపై ఉన్న రుణాల్ని చెల్లించని వైసీపీ ప్రభుత్వం, లబ్ధిదారులకు ఇళ్లు ఇస్తోంది. రేపు బ్యాంకులు వారికి నోటీసులిస్తే, జగన్ సమాధానం చెబుతారా? అని బొండా ఆగ్రహం వ్యక్తంచేశారు.

చైతన్యరథం

## జగన్ ప్రిజనరీ ఆలోచనల ప్రతిఫలమే

# పోలవరం వినాశనం

- రాష్ట్రానికి వరప్రదాయినిగా నిలవాల్సిన ప్రాజెక్ట్‌ను, ధనదాహం, మూర్ఖత్వంతో జగన్ బలితీసుకున్నాడు.
- గైడ్ బండ్ రిటైనింగ్ వాల్ కుంగిపోవడం, ఎగువకాపర్ డ్యామ్ దెబ్బతినడాన్ని పీ.పీ.ఏ గుర్తించే వరకు జగన్ ప్రభుత్వం నిద్రపోయింది.
- 2020లో డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే, 2022లో ప్రాజెక్ట్ పూర్తిచేస్తామంటూ జగన్ అతని భజనబృందం నిస్సిగ్గుగా ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేసింది.
- పీ.పీ.ఏ నిపుణుల బృందం, ఐ.ఐ.టీ హైదరాబాద్ నివేదికలపై ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏం సమాధానం చెబుతారు?
- పోలవరాన్ని నాశనంచేసిన జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రప్రజల తరుపున పీ.పీ.ఏ విభాగం కాలర్ పట్టుకొని నిలదీయాలి
- పోలవరాన్ని నాశనంచేసి, రాష్ట్రానికి సాగు, తాగునీరులేకుండా చేసినందుకు ప్రజలకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, ఎమ్మెల్యే, నిమ్మల రామానాయుడు



రాష్ట్రానికి వరప్రదాయిని అయిన పోలవరం ప్రాజెక్ట్‌కి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శనిలా, శాపంగా మారారని, ఆయన ప్రభుత్వం ప్రాజెక్ట్‌కు గుదిబండగా తయారైందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, శాసనసభ్యులు, నిమ్మల రామానాయుడు విమర్శించారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలకమైన స్పిల్ వేను సుడిగుండాల ముప్పునుంచి నివారించడానికి నిర్మించిన గైడ్ బండ్ రిటైనింగ్ వాల్ కుంగిపోవడం, ఎగువ కాపర్ డ్యామ్ నుంచి లీకేజీలు రావడాన్ని పీ.పీ.ఏ (పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ) బృందం నిర్ధారించడం ముఖ్యమంత్రి ప్రిజనరీ ఆలోచనలకు నిదర్శనమన్నారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రిజనరీ ఆలోచనలకు పోలవరంప్రాజెక్ట్ వినాశనమే పెద్ద ఉదాహరణ అన్నారు. చంద్రబాబు పనితీరు చూసే ఆయనను విజనరీ అంటున్నామని నిమ్మల పేర్కొన్నారు. కేవలం 5 సంవత్సరాల్లో పోలవరం నిర్మాణాన్ని చంద్రబాబు 72శాతం పూర్తిచేశారు. ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరిపించడం కోసం 28సార్లు ప్రత్యక్షంగా పోలవరం పనుల్ని పరిశీలించారు. 82సార్లు వర్చువల్‌గా అధికారులతో సమావేశమయ్యారు. 2020 జూన్ నాటికి పోలవరం పూర్తి చేయాలన్న దృఢచిత్తంతో చంద్రబాబు ప్రాజెక్ట్ పనుల్ని శరవేగంగా జరిపించారు. దానికి నిదర్శనమే 24గంటల్లో 32లక్షలక్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పని జరగడం, ఆ ఘనత మొత్తం గిన్నిస్ రికార్డుల్లో నిలవడం. గోదావరినీటిని రాష్ట్రంలోని ఇతరనదులతో అనుసంధానం చేసేలా, రాష్ట్రానికి సాగునీరు, తాగునీరు సమస్యలేకుండా చేసేందుకు చంద్రబాబు పడిన తపన, చేసినపనులే ఆయన విజనరీ ఆలోచనకు తార్కాణాలు. 2014-19మధ్యన పోలవరం నిర్మాణంకోసం చంద్రబాబు, ఆయన ప్రభుత్వం ఎంతగానో పాటుపడితే, జగన్ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే ప్రాజెక్ట్ ని పాడుపెట్టాడని రామానాయుడు విమర్శించారు.

### ముఖ్యమంత్రి అవ్వగానే జగన్ పోలవరం వినాశనానికి శ్రీకారం చుట్టారు

ముఖ్యమంత్రి అవ్వగానే జగన్ పోలవరం నిర్మాణ పనులు నిలిపేయడం ద్వారా ప్రాజెక్ట్ వినాశనానికి శ్రీకారం చుట్టారని రామానాయుడు ఆరోపించారు. ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా ఒకే పనిని రెండు సంస్థలు చేస్తే భవిష్యత్‌లో ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రమాదం ఏర్పడితే ఎవరు బాధ్యతవ హిస్తారన్న పీపీఏ సందేహాల్ని కూడా ఖాతరు చేయకుండా జగన్ ఏకపక్షంగా, మూర్ఖత్వవతో వ్యవహరించారు. రివర్స్ టెండరింగ్ డ్రామాలాడి, రిజర్వ్ టెండరింగ్ చేసి, పోలవరం ప్రాజెక్ట్‌ని బలితీసుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తై ఉంటే జూన్ 1 నాటికే కాలువల్లో ఉధృతంగా నీటి ప్రవాహం ఉండేది. కానీ ఇప్పుడు కాలవల్లో మోకాలిలోతు కూడా నీళ్లులేవని రామానాయుడు అన్నారు.

### జగన్, ఆయన భజన బృందం నిస్సిగ్గుగా ప్రజల్ని నమ్మించే ప్రయత్నంచేసింది

2020 ఆగస్ట్‌లో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే, జగన్మోహన్ రెడ్డి, ఆయన మంత్రులు అసెంబ్లీలో 2021జూన్‌కి, 2022 డిసెంబర్‌కి ప్రాజెక్ట్‌ని పూర్తి చేస్తామంటూ ప్రగల్భాలు పలికారని నిమ్మల విమర్శించారు. డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే, రెండేళ్లవరకు ప్రాజెక్ట్‌లో అదిఉందో లేదోకూడా తెలుసుకోకుండానే జగన్, ఆయన భజనబృందం నిస్సిగ్గుగా ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేసింది. తమ ప్రభుత్వ చేతగానితనం ప్రజలకు తెలియకుండా చేసేందుకు ప్రతిపక్షాలను, ప్రజల్ని, ఇతరసంఘాల నాయకుల్ని ఎవరినీ ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్లకుండా అడ్డుకుందని రామానాయుడు అన్నారు.

### పీ.పీ.ఏ, ఐ.ఐ.టీ హైదరాబాద్ నివేదికలపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతాడు?

2022 నాటికి పూర్తవ్వాల్సిన పోలవరం ప్రాజెక్ట్ జగన్ నిర్వాకం, ప్రభుత్వ తప్పిదాలతోనే నిలిచిపోయిందని చెబుతూ, సాక్షాత్తూ పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ కార్యదర్శి, ఏపీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి లేఖ రాశారని నిమ్మల చెప్పారు. డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి, గైడ్ బండ్ కొట్టుకు పోవడానికి, పోలవరం పూర్తిగా అటకెక్కడానికి జగన్మోహన్ రెడ్డి మతిలేని ఆలోచనలే కారణం. ఈ మాట మేం చెప్పడంకాదు.. పీ.పీ.ఏ నిపుణుల బృందం, ఐ.ఐ.టీ హైదరాబాద్ వారే తేల్చారు. పీ.పీ.ఏ, ఐ.ఐ.టీ హైదరాబాద్ నివేదికలపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారని నిమ్మల ప్రశ్నించారు.

### జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్రప్రజల పక్షాన పీపీఏ నిలదీయాలి

ఆంధ్రప్రదేశ్ ను కరువు రహితంగా మార్చే గొప్ప ప్రాజెక్ట్‌ని జగన్మోహన్‌రెడ్డి తన దుర్మా ర్గపు ఆలోచనలతో సర్వనాశనం చేశారని నిమ్మల అన్నారు. జగన్ రాష్ట్రానికి, మరీముఖ్యంగా రైతాంగానికి చేసిన అన్యాయంపై ప్రతిపౌరుడు ఆయన్ని చొక్కాపట్టుకొని నిలదీయాలి. తాము చెప్పినా వినకుండా ఒకేపనిని రెండు ఏజెన్సీలకు ఎందుకు ఇచ్చారని, దాని వల్ల ప్రాజెక్ట్‌కు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీచేస్తారని పీ.పీ.ఏ కూడా ముఖ్యమంత్రిని ప్రశ్నించాలన్నారు. తన ధనదాహంతో, మూర్ఖత్వంతో పోలవరం ప్రాజెక్ట్‌ను బలి తీసుకున్న జగన్మోహన్ రెడ్డి క్షమార్హుడు కాదన్నారు. జగన్ నిర్వాకంతో గోదావరి, కృష్ణా డెల్టా స్థిరీకరణ నిలిచిపోయింది. గోదావరి నీరు ఉత్తరాంధ్రకు, రాయలసీమకు చేరకుండా వృథాగా సముద్రం పాలైంది. ఇన్ని ఘోరమైన తప్పిదాలకు పాల్పడిన ముఖ్యమంత్రిని పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ నిలదీసి, కఠిన చర్యలుతీసుకోవాలని రాష్ట్రప్రజల తరఫున నిమ్మల డిమాండ్ చేశారు.

### టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక 2019, జూన్ 1నే కథనం ప్రచురించింది

2019 మే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన జగన్, పోలవరం ప్రాజెక్ట్‌కి సంబంధించి జరుగుతున్న అన్నిపనులు నిలిపేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. జగన్ తీసుకున్న నిర్ణయాన్ని జూన్ 1వ జాతీయ దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రముఖంగా ప్రచురించింది. సరైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, పనులు చేస్తున్న ఏజెన్సీలను కాదని జగన్ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం వల్లే పోలవరం బలైంది. 2019 ఆగస్ట్ 16న అప్పటి పీ.పీ.ఏ సీఈవో ఆర్.కే.జైన్ ప్రాజెక్ట్ పనులుచేస్తున్న ఏజెన్సీలను మార్చవద్దని జగన్ ప్రభుత్వానికి లేఖరాసి మర్యాద పూర్వకంగా విన్నవించుకున్నారు. ఎవరుచెప్పినా, ఏంజరిగినా తాను అనుకున్నదే జరగాలన్న ముఖ్యమంత్రి తన పెడధోరణితో, ముందుకెళ్లి అప్పటి వరకు పోలవరం ప్రాజెక్ట్ పనులు చేస్తున్న నవయుగ, బేకమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థల్ని నిర్దాక్షిణ్యంగా తొలగించాడు. ఎగువకాపర్ డ్యామ్ పనులు టీడీపీ ప్రభుత్వంలో 80శాతంపూర్తయ్యాయి. జూన్, జూలైలో వరదలు వచ్చేనాటికి ఎగువకాపర్ డ్యామ్ పనులుపూర్తయితే, వరదలధాటికి డయాఫ్రమ్ వాల్ దెబ్బతినకుండా ఉండేది. ఎగువ కాపర్ డ్యామ్ పనులు చేస్తున్న సంస్థను కాదన్న జగన్ నిర్ణయమే డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి ప్రధాన కారణం. వరదనీటిని మళ్లించే యంత్రాంగం ప్రాజెక్ట్ ప్రాంతంలో అందుబాటులో లేకుండా చేయడం కూడా మరో కారణం. ఏజెన్సీ సంస్థలు, అధికారులు, యంత్రాంగం ఎవరూ లేకుండా చేసిన జగన్ ప్రాజెక్ట్ ని గాలికి వదిలేయడంతో టీడీపీ ప్రభుత్వంలో జరిగిన పనులన్నీ నీళ్లపాలయ్యాయి. ఐ.ఐ.టీ హైదరాబాద్ నిపుణులు డయాఫ్రమ్ వాల్ ను పరిశీలించి, ఎందుకు దెబ్బ తిన్నదోవివరిస్తూ పీ.పీ.ఏకు నివేదిక ఇచ్చింది. ఒకే పనికి రెండ ఏజెన్సీలను నియమించడం కూడా డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి కారణమని తేల్చింది. మూడు నెలల్లో పూర్తికావాల్సిన కాపర్ డ్యామ్ పనుల్ని రాష్ట్రప్రభుత్వం 14నెలలు అయినా ఎందుకు పూర్తి చేయలేకపోయిందని కూడా ఐ.ఐ.టీ హైదరాబాద్ తన నివేదికలో ప్రశ్నించింది. 2020ఆగస్ట్‌లో వరదలు వచ్చే సమయానికి ఎగువ, దిగువకాపర్ డ్యామ్ లపనులు పూర్తి చేయకపోవడమే డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమని తేల్చింది. ఐ.ఐ.టీ హైదరాబాద్ నివేదికపై ముఖ్యమంత్రి ఏంసమాధానం చెబుతారని రామానాయుడు ప్రశ్నించారు.

చైతన్యరథం

## లక్షకుపైగా విభిన్న ప్రతిభావంతుల

# పింఛన్లు తొలగించిన దుర్మార్గుడు జగన్

- రాష్ట్రం నుంచి వైసీపీని తరిమికొట్టే వరకు విభిన్నప్రతిభావంతులు విశ్రమించకూడదు
- విభిన్నప్రతిభావంతులకు గోనుగుంట్ల కోటేశ్వరరావు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు
- మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి విభిన్నప్రతిభావంతుల సమావేశం



రాష్ట్రంలో లక్షకుపైగా విభిన్నప్రతిభావంతుల పింఛన్లు తొలగించిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని, వైసీపీ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టే వరకు విభిన్నప్రతిభావంతులు విశ్రమించకూడదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీడీపీ విభిన్నప్రతిభావంతుల రాష్ట్రవిభాగం గౌరవఅధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో రాష్ట్రస్థాయి విభిన్నప్రతిభావంతుల సమావేశం నిర్వహించారు. విభిన్నప్రతిభావంతులకు గోనుగుంట్ల కోటేశ్వరరావు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. అనంతరం గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ... "తెలుగుదేశంపార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్రకార్యవర్గ సమావేశం జరుపుకోవడం మనందరికీ గర్వకారణం. మనందరి దేవుడు చంద్రబాబు ఆదేశాలతోనే నేడు మనం ఇక్కడ సమావేశమయ్యాం. 4ఏళ్లుగా దళితుల్ని, బీసీల్ని, మైనారిటీలను దారుణంగా హింసించిన జగన్‌రెడ్డి, వారందరి కంటే అధికంగా విభిన్నప్రతిభావంతుల్ని వేధించాడు. 5.60లక్షల మంది విభిన్నప్రతిభావంతులకు చంద్రబాబు పింఛన్లు ఇస్తే, వాటిలో లక్షకు పైగా పింఛన్లు తొలగించిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి. పింఛన్లు తొలగించారని నాసోదరులు ఎవరూబాధపడకండి. టీడీపీ ప్రభుత్వంరాగానే విభిన్న ప్రతిభావంతులు కోల్పోయిన పింఛన్లను వడ్డీతోసహా తిరిగి ఇప్పించేలా కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుని ఒప్పిస్తాను. విభిన్న ప్రతిభావంతులు బయట తిరగాలంటే వారికి వాహనాలు అవసరమని భావించే, చంద్రబాబు పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా వాహనాలు ఇచ్చారు. హెూండా యాక్టివ్ త్రిచక్రవాహనాల్ని చంద్రబాబు విభిన్నప్రతిభావంతులకు ఇస్తే, జగన్ నాసిరకం వాహనాల్ని, అదీ తనపార్టీ ఎమ్మెల్యేలు చెప్పిన వారికే ఇచ్చాడు." అని కోటేశ్వరరావు మండిపడ్డారు.

### టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా ఇళ్లు

"చంద్రబాబు విభిన్నప్రతిభావంతులకు రూ.లక్షనుంచి రూ.5లక్షల వరకు స్వయం ఉపాధి రుణాలు అందించారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క విభిన్నప్రతిభావంతుడికి పైసారుణం ఇవ్వలేదు. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తానన్న జగన్... ఆ హామీని విస్మరించి, విభిన్నప్రతిభావంతులకు కూడా తీరని అన్యాయం చేశాడు" అని గోనుగుంట్ల ధ్వజమెత్తారు. "జగన్ తనహామీని అమలు చేసి ఉంటే, 8వేలమంది విభిన్నప్రతిభావంతులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేవి.



టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఇళ్లులేని విభిన్నప్రతిభావంతులకు అన్ని వసతులతో కూడిన ఇళ్లను ఉచితంగా నిర్మించి ఇస్తాం. వివాహప్రోత్సాహక బహుమతి కింద రాష్ట్రంలోని విభిన్నప్రతిభావంతుల్ని ఎవరైతే పెళ్లిచేసుకుంటారో, వారికి ఎలాంటి షరతులు లేకుండా, రూ.2లక్షలు ఇవ్వమని చంద్రబాబుని కోరతాను. జగన్ వివాహ ప్రోత్సాహకం కింద రూ.1.50లక్ష ఇస్తాననిచెప్పి ఒక్కరికీ ఇవ్వకుండా విభిన్న ప్రతిభా వంతుల్ని దారుణంగా మోసగించాడు. 2016దివ్యాంగుల చట్టాన్ని ప్రస్తుతం వారి కళ్ల నీళ్లుతుడిచేలా జగన్ తూతూమంత్రంగా అమలు చేశాడు. అలాకాకుండా పకడ్బందీగా, విభిన్నప్రతిభావంతులకు కచ్చితమైన మేలు జరిగేలా, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక కట్టుదిట్టంగా అమలు జరిగేవిధంగా అన్నిప్రభుత్వ శాఖలకు జీవోలు విడుదల చేయిస్తాం. జీవోల విడుదలతో పాటు ప్రత్యేకనిధి ఏర్పాటు చేయిస్తాం. ప్యారా స్పోర్ట్స్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి, ఆక్రీడల్లో రాణించిన వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశంకల్పిస్తాం. ఒకకుటుంబంలో ఎందరు విభిన్న ప్రతిభావంతులుంటే అందరికీ పింఛన్లు అందిస్తాం." అని కోటేశ్వరరావు స్పష్టం చేశారు.

### లక్ష మందితో భారీ బహిరంగ సభ

"యువగళం పాదయాత్రలో విభిన్నప్రతిభావంతులు లోకేశ్‌ను కలిసి తమసమస్యలపై వినతిపత్రం ఇచ్చిన సందర్భంలో వారికోసం టీడీపీ ప్రభుత్వం రూ.5వేలకోట్లు ప్రత్యేకంగా ఖర్చుపెడతామని చెప్పడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. విభిన్నప్రతిభావంతుల సమస్యల్ని అవగాహన చేసుకోవడానికి, వారిస మస్యల్ని తీర్చడానికి లోకేశ్ ఇచ్చినహామీ గొప్పఅవకాశంగా నిలుస్తుంది. రాష్ట్రానికి, ప్రజలకు జగన్ చేసిన అన్యాయాన్ని, వంచనను అందరికీ తెలిసేలా చేయడానికి ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో లక్షమంది విభిన్న ప్రతిభావంతులతో భారీ బహిరంగసభ నిర్వహించబోతున్నాం. విభిన్నప్రతిభావంతులకు పింఛన్, ఉద్యోగాలు, స్వయంసహాయక రుణాలు ఏవీ ఇవ్వకుండా మోసగించిన జగన్‌ను రాష్ట్రం నుంచి తరమి కొట్టే వరకు మనం విశ్రమించకూడదు. " అని కోటేశ్వరరావు పిలుపునిచ్చారు.

### విభిన్నప్రతిభావంతుల ప్రచారం ప్రజల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది : పంచుమర్తి అనురాధ

"విభిన్నప్రతిభావంతుల ప్రచారం ప్రజల్నితీవ్రంగా ప్రభావితంచేస్తుంది. చంద్రబాబు మరలా ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి, ప్రజలకుజరిగే మేలుఏమిటో చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉంది. టీడీపీ విభిన్నప్రతిభావంతులు విభాగం దీనిలో కీలకభూమిక పోషించాలని కోరుతున్నాను" అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వ్యాఖ్యానించారు. "మాట్లాడితే బటన్ నొక్కాను అంటున్న జగన్, ప్రభుత్వం ఇచ్చే సొమ్ము ఎవరిఖాతాల్లోకి ఎంతమొత్తంవెళ్తుందో, ప్రభుత్వం ఎంతవిడుదల చేస్తుందో చెప్పడు. అంకెలగారడీ, మాయమాటలతో ప్రజల్ని జగన్ మోసగిస్తున్నాడు. ల్యాండ్, శాండ్, మైనింగ్, మద్యం మాఫియాలతో రాష్ట్రాన్నిదోచుకోవడం, కుల, మతాల పేరుతో ప్రజల్నివిచ్ఛిన్నం చేయడమే జగన్ నాలుగన్నరేళ్లలో సాధించింది. నాడు-నేడు పేరుతో జగన్ తీసుకున్న తలతిక్కనిర్ణయాలు రాష్ట్రవిద్యారంగానికి శాపంగా మారాయి. 27శాతం మంది విద్యార్థులు ప్రాథమికవిద్యకు



దూరమయ్యారు. చెత్తమీద పన్నువేసిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు. చంద్రబాబు మరలా ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి, ప్రజలకు చాలాఅవసరం. ఆయన చూడనిపదవి, చేయని అభివృద్ధిలేదు. రాజకీయాలు ఆయనకు కొత్తకాదు. కానీఆయన అవసరం, ఆశీస్సులు రాష్ట్రా నికి, ప్రజలకు అవసరం. లోకేశ్ యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్యస్పందన వస్తోంది. ఇంటిని, ఇల్లాలిని, తల్లిదండ్రుల్ని వదిలేసి లోకేశ్ ఎవరికోసం ఎండను, వానను లెక్కచేయకుండా తిరుగుతున్నాడో మనందరం తెలుసుకోవాలి. విభిన్నప్రతిభావంతులు ఎవరికీ ఎందులోనే తీసిపోరు." అని అనురాధ పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ విభిన్న పతిభావంతుల విభాగం రాష్ట్రఅధ్యక్షుడు పీ.జే.సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు మండపవెంకట్రావు, హరీశ్, ప్రధానకార్యదర్శులు జోజిబాబు, శ్రీనివాసులు, దుర్గారావు, ప్రభాకర్, గాంధీ, ఎల్లప్ప అధికారప్రతినిధులు సాయిజనార్ధన్, జాకబ్ ముఖ్యనాయకులు బాలు, శ్రీనివాస్ గౌడ్, మాధవి, చంద్రకళ, లక్ష్మీసునీత, కార్తీక్, మురళి, కడపశ్రీను, వీరారెడ్డి, భాస్కర్ రెడ్డి, అలీ, వెంకట్, శ్రీనివాస్, రాము, వెంకటరెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్ చౌదరి, లక్ష్మణ్, సురేశ్, వాసు, మరియు పార్లమెంట్ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

https://www.telugudesam.org/



విశాఖపట్టం అంటే ప్రశాంతమైన నగరం. ప్రశాంతమైన నగరాన్ని అల్లకల్లోలం చేసిన పాపం జగన్ మోహన్ రెడ్డిదే

- కోండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి

# జగన్ మోహన్ రెడ్డి పాలనతో రాష్ట్రంలో చిత్ర.. విచిత్ర పరిస్థితులు

**- ఎమ్మెల్యే గద్దె రామమోహన్ -**



- ప్రశాంతంగా ఉన్న విశాఖను అల్లకల్లోలం చేసిన జగన్ మోహన్ రెడ్డి
- విజయవాడ 13వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారంటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో చిత్ర.. విచిత్ర పరిస్థితులను చూస్తున్నామని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మారెడ్డి శ్రీనివాస రెడ్డి చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్ పరిధిలోని ఎలక్ట్రిసిటీ కాలనీలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్ళి వివరించారు. అనంతరం డివిజన్‌లోని బూత్ కన్వీనర్లతో సమావేశం ఏర్పటు చేశారు. తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు శివ సాంబిరెడ్డి, తూర్పు నియోజకవర్గ పరిశీలకుడు సుఖవాసి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో చిత్ర విచిత్రాలు చూపిస్తున్నారని చెప్పారు. శాంతి కాముకులు ఎక్కడ ఉంటారంటే విశాఖపట్నం అని చెప్పుకుంటామని. అలాంటి విశాఖపట్నంలో లోక్‌సభ ఎంపీ కుటుంబసభ్యులను కిడ్నాప్ చేసే పరిస్థితులు రాష్ట్రంలో నెలకున్నాయన్నారు. విశాఖపట్నంలో ఒక ఎంపీ భార్య కొడుకు, ఆడిటర్ను కిడ్నాప్ చేశారంటే రాష్ట్రంలో అంతకంటే దారుణమైన పరిస్థితులు మరొకటి ఉండవన్నారు. విశాఖపట్టం అంటే ప్రశాంతమైన నగరం అని అక్కడి ప్రజలు కూడా వారి అవసరాలు, పనులు చూసుకోవడం తప్ప వారికి మరో అలవాటు ఉండదన్నారు. ప్రశాంతమైన విశాఖనగరాన్ని అల్లకల్లోలం చేసిన పాపం జగన్ మోమన్ రెడ్డిదేనని చెప్పారు. తాతల నాటి స్థలాలకు అన్ని హక్కులు, పత్రాలు ఉన్నా సరే భూయజమానులకు అక్కడి అధికారులు రిజిస్ట్రేషన్లు చేయడం లేదని, తమ భూములను ఎందుకు రిజిస్ట్రేషన్ చేయడం లేదని భూ యజమానులు అడిగితే పలానా రెడ్డిని కలవమని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఇంతకంటే దారుణమైన పరిస్థితులు దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఉండవని చెప్పారు. తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న భవిష్యత్తుగా గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి సూట్కేస్ కంపెనీలను పెట్టి రాష్ట్రంలో అవినీతికి పాల్పడారన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రజా వ్యతిరేఖ విధానాలను అవలంభిస్తున్నారని మండిపడ్డారు. జగన్‌మోహన్‌రెడ్డి హాయంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందన్నారు. రైతుల ఆత్మహత్యలు జగన్ పాలనలో ఎక్కువయ్యాయన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలన్నా, వ్యవసాయ రంగం అభివృద్ధి చెంది రైతులు సంతోషంగా ఉండాలన్నా చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. జగన్మోహన్రెడ్డి పాల్పడిన అవినీతి, చేస్తున్న మోసాల గురించి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు విపులంగా వివరించి వచ్చే ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, ఈశ్వర్ పేరేపి, కొర్రపాటి శ్రీనివాస్, నూతి శ్రీనివాస్, శొంఠి సాయిలక్ష్మి, హారిక, బావిరాజు నాని, కొత్తపల్లి దుర్గారావు, శొంఠి నాగేశ్వరరావు, మాదిరెడ్డి రవి, నిడమానూరు లోకేశ్వరరావు, గద్దె శివయ్య, ఎం.శివాజి, కుమ్మరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి పథకం పనుల్లో రూ.4.20 కోట్ల గోల్‌మాల్



అన్నమయ్య జిల్లాలో రామచోటి తెలుగుదేశం పార్టీ కార్యలయంలో మంచినీటి పథకం పనుల్లో రూ.4.20 కోట్ల వైసీపీ నేతలు గోల్ మాల్ చేశారని తెలుగుదేశం పార్టీ రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు తమ పనులు చేయించుకు నేందుకు అధికారుల పై ఒత్తిడి తెస్తున్నారన్నారు. 2019-2020 సంవత్సరంలో వాటర్ ట్యాంక్ లతో నీటి సరఫరా చేసినట్లు బిల్లులు చేసుకునేందుకు వైసిపి నేతలు సిద్ధమయ్యారన్నారు. ఇసుక, మట్టి, మద్యంతోపాటు సహజ వనరులను కొల్లగొడుతున్నారని, ఉమ్మడి కడప జిల్లా కలెక్టర్ బిల్లులను పట్టించుకోక పోవడంతో కొత్తగా వచ్చిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ బిల్లులకు అడ్మినిస్ట్రేషన్ కింద బిల్లులు చేయడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. కార్యకర్తల సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం నిధులను అప్పనంగా పంచేందుకు సిద్ధమైందన్నారు. వేయని రోడ్లకు సైతం బిల్లులు చేసుకునే పరిస్థితి ఉందనీ రమేష్ తీవ్రంగా విమర్శించారు.

# ఎమ్మెల్యే కైలా అనిల్.. నీ ఆకలికి అంతేలేదా?

**- పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా నిరసన -**

- నీ కాసుల కక్కుర్తికి.. ప్రజలు బలైపోవాలా?
- కాంట్రాక్టర్‌ను బెదిరించి అర్ధాంతరంగా రోడ్ పనులు ఆపేయడం సిగ్గుచేటు
- "అధ్వాన్నంగా రోడ్లు... ప్రజల పాట్లు" అంటూ వర్ల కుమార్ రాజా నిరసన



నీ కాసుల కక్కుర్తి తీరకుంటే జోలె పట్టి, బిచ్చమెత్తి నీకు కప్పం కడతాం.. ముందు రోడ్లు వేయించు కైలే అనిల్ అంటూ పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పమిడిముక్కల మండలం కృష్ణాపురంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టారు. అధ్వాన్నంగా తయారైన రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నా.. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. కృష్ణాపురం-పమిడిముక్కల, కృష్ణాపురం-గూడెం, కృష్ణాపురం-ఐలూరు, కృష్ణాపురం-కూచిపూడి రోడ్లు అధ్వాన్నంగా తయారై ఆ రోడ్లపై ప్రయాణం అంటేనే వణికిపోయే పరిస్థితి నెలకొందన్నారు. సగం పనులు పూర్తైన తర్వాత స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కమిషన్ల బెదిరింపులు, కప్పం కడితేనే పనులకు సహకరిస్తామనడంతో ఆరు నెలలుగా పనులు అర్ధాంత రంగా వదిలేసి కాంట్రాక్టర్ పారిపోయాడని ఆరోపిం చారు. రాష్ట్రాన్ని ఉద్ధరించేస్తున్నానని, రోడ్లపై గుంతలు ఉండడానికి వీల్లేదని ప్రతి ఆరు నెలలకు ఒకసారి ముఖ్యమంత్రి చెప్పడం తప్ప.. ఆచరణలో కనిపించడం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్‌కు చిత్తశుద్ధి ఉంటే.. ఈ రోడ్లపై ఒక్కసారి ప్రయాణించండి అని అన్నారు. ప్రతి రోజూ కనీసం పది మంది ఈ గుంతల రోడ్లపై ప్రమాదాలకు గురవుతు న్నారని, ఆస్పత్రుల పాలవుతున్నా, ఎమ్మెల్యే అనిల్ కుమార్ డబ్బు ఆకలి తీరలేదా? ఓట్లువేసి గెలిపించిన ప్రజలు రోడ్లపై పడి ప్రాణాలు వదులు తుంటే సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా మధ్యలో ఆగిపోయిన రోడ్ల నిర్మాణ పనులు తక్షణమే పూర్తి చేయాలి. 15 రోజులలో రోడ్డు పనులు పున ప్రారంభించక పోతే మా పోరాటం తీవ్రతరం చేస్తాం. అని పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా హెచ్చరించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ అలసత్వంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు, మహిళల అభివృద్ధి కోసమే చంద్రబాబు మేనిఫెస్టోలో పలు పథకాలు చేర్చారు.

- ప్రత్తిపాటి పుల్లరావు, మాజీ మంత్రి

## ఈ నెల 20 నుండి భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర



20వ తేది నుండి ఏలూరు జిల్లాలో జరగబోవు "భవిష్యత్తుకు గ్యారెంటీ" బస్సు యాత్ర రూట్ మ్యాప్, షెడ్యూల్‌ను విడుదల చేసిన జోన్-2 ఇంచార్జ్, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మహానాడు కార్యక్రమంలో చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల బడేటి రాధాకృష్ణయ్య (చంటి), పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శీను, నూజివీడు నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్ తదితరులు

## గో బ్యాక్ సీఎం అంటూ మహిళల నిరసన

- సైకో సీఎం అంటూ నల్ల బెలూన్‌ల ఎగరవేత -



గుడివాడ టిడ్కో ఇళ్ల పరిశీలన కోసం వస్తున ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి శుక్రవారం నిరసన సెగ తగిలింది. నల్ల బెలూన్లను వదిలి గో బ్యాక్ సీఎం, సైకో సీఎం అంటూ నినాదాలు చేస్తు మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సమయంలో నిరసన వ్యక్తం చేస్తున మహిళలు మాట్లాడుతూ చంద్రబాబు కట్టించిన 8,912 టిడ్కో ఇళ్లను చూసేందుకు రావడం లేదని, ఆయన తండ్రి వైఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు వస్తున్నారని జగన్ పర్యటనను నిరసిస్తూ మహిళలు సభాస్థలికి వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారని, అందుకే ఇక్కడి నుంచే నిరసన వ్యక్తం చేస్తున్నామని విమర్శించారు. గో బ్యాక్ సీఎం, సైకో సీఎం అంటూ.. నల్ల బెలూన్లను గాల్లోకి వదిలారు అని ఆరోపించారు. జగన్ పర్యటన సందర్భంగా ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడాని తీవ్రంగా ఖండించారు.

## 347 రోజులకు చేరుకున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్

### శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా కొన్నసాగుతున్న అన్నదాన మహా యజ్ఞం



జాతీయ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షలు నెట్టెం రఘురాం ఆశీస్సులతో టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో నడుస్తున్న అన్న క్యాంటీన్లో 347వ రోజు 619 మంది కడుపునిండా భోజనం వడ్డించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులకు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులకు, దివ్యాంగులకు, అభాగ్యులకు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం సాయి ప్రసాద్, మైనేని రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేలి నాగేశ్వరరావు, జి.వి.ఎల్, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, సయ్యద్ ఉమ్మర్, నరి, ప్రసాదపు మురళి, సూరా సతీష్, సర్వేపల్లి శ్రీనివాస్, కుంభ కోటి, వేట వెంకయ్య పొట్టబత్తిన రాము, ప్రసాద్ మానికొండ శ్రీనివాసరావు, ఎస్.ఎల్.టి.స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే బెస్తల అభివృద్ధి సాధ్యం



తెలుగుదేశం పార్టీతోనే బెస్తల అభివృద్ధి సాధ్యమని శుక్రవారం జిల్లా కేంద్రం నందు తెలుగుదేశం పార్టీ బీసీ పోరుబాట కార్యక్రమం రాయచోటిలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం కార్యాలయంలో బెస్త సాధికార కమిటీ ఆధ్వర్యంలో రాయచోటి మాజీ శాసన సభ్యులు రమేష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్‌లు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ బెస్త సాధికార కార్యక్రమంలో బెస్తలకు గత ప్రభుత్వం 75 శాతం సబ్సిడీ రుణాలు ఇచ్చారని, 2 వీలర్, 3 వీలర్ మరియు 4 వీలర్ వాహనాలు 75% సబ్సిడీ రుణాలు కింద ఇచ్చారని గుర్తు చేశారు. చేపల వేట, చేపలు పట్టుకునే వలలు, చేప పిల్లలు కూడా ఇచ్చారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత చేప పిల్లలు కానీ, వలలు కానీ ఇవ్వకపోగా, 217 జీవో తీసుకొచ్చి మత్స్యకారుల కడుపు కొట్టుతున్న ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇంటికి పంపిద్దామని పిలుపు నిచ్చారు. మత్స్యకారులకు విధించినటువంటి 217 జీవోను తొలగిచ్చేసి సబ్సిడీ రుణాలు ఇచ్చే విధంగా మత్స్యకారుల సమస్యలన్నీ చంద్రన్న తీర్చగలరని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, అప్పుడే ఆంధ్ర రాష్ట్రము అభివృద్ధి చెందుతుందన్నారు.

## జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి కనకాచారి -



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి కనకాచారి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అవినీతి పాలనలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని, లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని విమర్శించారు. సొంత పార్టీ పార్లమెంటు సభ్యుని కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేయడం చూస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమన్నారు. గతంలో సొంత పార్టీ ఎంపీ రఘురామరాజా పై కక్ష కట్టిన వైనం భారతదేశం మొత్తం చూసిందని అన్నారు. సొంత పార్టీ వారిని కాపాడుకోలేని జగన్ రాష్ట్ర ప్రజలకు ఏం భరోసా కల్పిస్తారన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పామాయిల్ గింజలతో అభిషేకం



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో, ఆయనకు కృతజ్ఞతగా శుక్రవారం కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెంలో గ్రామ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పామాయిల్ గింజలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు నేడు దీనస్థితిలో ఉన్నారని, జగన్ రెడ్డి అలసత్వంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతు వ్యతిరేక విధానాలు ఎండగట్టడంతో ఆత్మవిశ్వాసం నింపి వ్యవసాయ రంగాన్ని, రైతులను ఆదుకునేందుకు చంద్రబాబు నాయుడు అన్నదాత పథకాన్ని తీసుకువచ్చారని రైతన్నలకు అండగా ఉండటమే చంద్రన్న ఆశయమన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో రుణమాఫీ, అన్నదాత సుఖీభవ ద్వారా ఒక్కో రైతుకు 1, 15, 000 రూపాయల లబ్ధి పొందారని, రాష్ట్రవ్యాప్తంగా 55 లక్షల మంది రైతులకు 15, 279 కోట్ల రూపాయల రుణమాఫీ ఇవ్వడం జరిగిందన్నారు. సైకో పాలనలో జగన్మోహన్ రెడ్డి వీటిని రద్దుచేసి రైతు భరోసా పేరుతో రైతులను దగా చేశారన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రైతు వ్యతిరేక విధానాలు ఎండగట్టి, రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపి వ్యవసాయ రంగాన్ని, రైతులను ఆదుకునేందుకు అండగా ఉండటమే చంద్రన్న ఆశయం

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# తూర్పులో అదనపు పోలీంగ్ కేంద్రాలు ఏర్పాటుకై గద్దె వినతి



విజయవాడ తూర్పు నియోజకవర్గంలో అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు విషయంలో అధ్యయనం చేసి. ప్రధాన ఎన్నికల అధికారికి నివేదించి నిర్ణయం తీసుకుంటానని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదితి సింగ్ తెలిపారు. శుక్రవారం శాసనసభ్యులు గద్దె రామమోహన్ విజయవాడ సబ్ కలెక్టర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అయిన ఆదితి సింగ్‌ను కలిసి బెంజ్ సర్కిల్ నుండి రామవరప్పాడు రింగ్ రోడ్డుకు తూర్పునున్న ఓటర్లకు ఆ ప్రాంతంలోనే పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారికి ఆయన ఒక వినతి పత్రం అందజేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి బెంజ సర్కిల్ వరకు నేషనల్ హైవేకు రెండు వైపులా ఉన్నటువంటి 3.4.10 డివిజన్లకు చెందిన వేలాది మంది ఓటర్లు ఆంధ్రలయోలా కాలేజీ, గుణదల ప్రాంతంలోని పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో జాతీయ రహదారికి తూర్పునున్న కాలనీల్లోని సీనియర్ సిటీజన్లు, అనారోగ్యంతో ఉండే వారు, పెద్దలు, మహిళలు అనేక మంది జాతీయ రహదారిని, రెండు సర్వీసు రోడ్లను దాటుకుని వెళ్ళి ఓటు వేయడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ మధ్య కాలంలో ఫ్లై ఓవర్లు నిర్మాణం జరిగి యాక్సిడెంట్లను, ట్రాఫిక్ నియంత్రను దృష్టిలో ఉంచుకుని లయోలా కాలేజీ వైపునకు వెళ్ళడానికి ఒకటి రెండు చోట్ల మాత్రమే అవకాశం ఇవ్వడంతో దూరం పెరిగిందన్నారు. జాతీయ రహదారిని, రెండు సర్వీసు రోడ్లును దాటుకుని వెళ్ళడానికి వృద్ధులకు, అనారోగ్యంతో ఉన్నవారికి, మహిళలకు తీరని ఇబ్బందిగా మారిందని గద్దె రామమోహన్ సబ్-కలెక్టర్కు వివరించారు. రింగ్ రోడ్డు నుంచి బెంజ సర్కిల్ వరకు తూర్పు ప్రాంతంలో నేషనల్ హైవే దాటకుండా ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేటా అనేక ప్రభుత్వ భవనాలు, మేరీస్ స్టెల్లా లాంటి విశాల భవనాలు, సచివాలయ భవనాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయని, వాటిల్లో ఆయా ప్రాంతాల వారికి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చని అందుకు అనువుగా ఉన్న కొన్ని ప్రాంతాలను గద్దె రామమోహన్ సబ్ కలెక్టర్కు వివరించారు. పోలీంగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల పోలింగ్ కేంద్రాలు ఆయా ప్రాంతాల ఓటర్లుకు దగ్గరగా ఉంటాయని, ఫలితంగా ఎన్నికల సమయంలో పోలింగ్ నమోదు శాతం కూడా పెరుగుతుందని తెలిపారు. సదరు విషయంపై సబ్-కలెక్టర్ ఆదితి సింగ్ సానుకూలంగా స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రధాన ఎన్నికల అధికారికి కూడా నివేధిక అందించి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## తిరుపతిలో అగ్నికి ఆహుతైన ప్రాంతాన్ని పరిశీలించిన గొల్ల

తిరుపతి నగరంలో స్థానిక గోవింద రాజస్వాములవారి ఆలయ సమీపం వద్ద గత 33 సంవత్సరాలుగా లావణ్య ఫోటో సూడియో మూడు అంతస్తుల వాణిజ్య సముదాయం ప్రమాదవశాత్తు శుక్రవారం అగ్నికి ఆహుతైన సంఘటనను తెలుసుకొని వెంటనే టీడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ సంఘటనా స్థలాని పరిశిలిచారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయంలో పనిచేస్తున్న కార్మికులను ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. పరిసరాలను పరిశీలించిన తదుపరి మీడియా విలేఖరులతో మాట్లాడుతూ జరిగిన సంఘటన దురదృష్టకరం. ఎవరికి ఎటువంటి ప్రాణహానిగానీ. గాయాలుగానీ జరుగలేదని అంతా ఆభగవంతుని దయతో బయటపడ్డారని తెలిపారు. తిరుపతి నగరం విస్తరణ ఎక్కువైనందున అగ్నిమాపక కేంద్రాలను కూడా



పెంచాలని, అదేవిధంగా ఎత్తైన సముదాయాలనందు ఇలాంటి సంఘటనలు జరిగినపుడు ఆధునిక యంత్ర సామగ్రిని ఉపయోగించేవిధంగా ప్రభుత్వం సమకూర్చాలని డిమాండ్ చేసారు. స్మార్ట్ సిటీ పేరట కేంద్ర ప్రభుత్వం సంమృద్ధిగా నిధులను సమకూర్చుతున్నా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను ఖర్చు చేయడంలేదని ఎద్దేవా చేశారు.

## టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సహాయం చేసిన బండారు శ్రావణిశ్రీ



శింగనమల నియోజకవర్గ పరిధిలోని శింగనమల మండలం, తరిమెల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెంకటేష్ భార్య వార్డ్ మెంబర్ లక్ష్మీదేవిని రాజకీయ కక్ష్యల వల్ల వేదించగా, లక్ష్మీదేవి గత కొద్దిరోజుల క్రితం ఆత్మహత్య చేసుకోవడంతో శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బండారు శ్రావణిశ్రీ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వారికీ ఆర్థిక సహాయం చేశారు.

## బీదాని పరామర్శించిన పలువురు టీడీపీ నేతలు





యువ నాయకుడు నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో టిడిపి మాజీ ఎమ్మెల్సీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు పాదయాత్రలో కాలుకి గాయం అయినది వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్న బీద రవిచంద్రనీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టీడీపి రాష్ట్ర బీసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ కో ఆర్డినేటర్ బీసి జనార్ధన్ రెడ్డి తదితరులు వైద్యశాల కెళ్ళి పరామర్శించారు. ఆయన త్వరగా కోరుకోవాలని మళ్లీ క్షేత్రయిద్దాయి రాజకీయలలో పాల్గొనాలని అకాంక్షించారు.

అనంతరం రాజకీయ పరిణామాలు గూర్చి కొంత సేపు చర్చించుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీగా విజయం సాధిస్తుందని మరల చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రజలు చూడాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలంటే సైకో పోవాలి సైకిల్ రావాలి అన్న నినాదాలతో ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.

## మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే టీడీపీ లక్ష్యం

- టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ -



ప్రజలకు తొలిదశ మేనిఫెస్టో వివరించడానికి నంద్యాల పట్టణంలోని 31వ వార్డు ఇంచార్జ్ అమాన్ ఆధ్వర్యంలో వార్డులోని ములసాగరం గట్టాల్ నగర్ ఇస్లాం పేటలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ నందు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తొలిదశ మేనిఫెస్టో రూపొందించారన్నారు. జగన్ మోసపూరిత విధానాలను ప్రజలు తెలుసుకున్నారని రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీకి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడింది. వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే. ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని సమానంగా చేసి చూపగల వ్యక్తి చంద్రబాబు ఒక్కరే

- పరిటాల సునీత, మాజీ మంత్రి

# సామాజిక వర్గాల సాధికారతే ప్రజాసాధికారత

**- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అధ్యక్షతన పార్టీ కేంద్ర కార్యాలయంలో మాలల ఆత్మీయ కలయిక -**

వివిధ కులాలు, సామాజిక వర్గాల సాధికారతే ప్రజాసాధికారత అని నమ్మి, అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ.. నాటి నందమూరి తారకరామారావు నుంచి నేటి నారా చంద్రబాబునాయుడు వరకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పథకాలను అమలు చేశారు.. త్వరలో రానున్న టిడిపి ప్రభుత్వంలో సైతం ఇదే పంథాను మరింత ఉధృతం చేసేలా సాధికార కమిటీల ఆధ్వర్యంలో సామాజిక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నాం.. అని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించి మాల ఆత్మీయ కలయక సమావేశం నిర్వహించారు. మాలల ఐక్యత చాటేలా త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహించడంతో పాటు..



వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, మాజీ మంత్రివర్యులు గొల్లపల్లి సూర్య రావు, మాజీ మంత్రి పీతల సుజాత, కూచిపూడి విజయమ్మ, మహాసేన సరిపల్ల రాజేష్, డోల బాల వీరాంజనేయ స్వామి, కోండ్రు మురళి, బి.ఎస్ విజయ్ కుమార్, జెడి రాజశేఖర్, మాజీ జెడ్పీ ఛైర్మన్ నిమ్మకు జయరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవతోటి సుందరయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి రమణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబాసు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లెదు సుశీలరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొమ్మాలపాటి ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దాసరి జయరాజు, గుంటూరు పార్లమెంటరీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి యనమాల ప్రకాష్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తాటి రామారావు, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణరావు, తురక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని డీజీపీ చెప్పడం సిగ్గుచేటు

**- మండిపడ్డ మాజీ మంత్రి చినరాజప్ప -**



ఏపీలో రోజు రోజుకు శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. రాష్ట్రంలో అరగంటకో హత్య, గంటకో అఘాయిత్యం, ఐదు నిమిషాలకో దాడి, దౌర్జన్యం జరుగుతున్నాయి. డీజీపీ మాత్రం శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పడం సిగ్గుచేటు" అని మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన చినరాజప్ప మాట్లాడుతూ.. సీఎం జగన్ మాదిరి ప్రభుత్వ అధికారులు అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. అధికార పార్టీ ఎంపీ కుటుంబ సభ్యుల్నే కిడ్నాప్ చేశారంటే.. సామాన్యుల పరిస్థితి ఏంటి? పదోతరగతి విద్యార్థిని పట్టపగలు పెట్రోల్ పోసి తగులబెట్టడం.. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నట్లా? అని చినరాజప్ప ప్రశ్నించారు.

## నాలుగేళ్ల వైసీపీ పాలనలో నరసరావుపేటలో అవినీతి తప్ప, అభివృద్ధి లేదు

**- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు -**

**- ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా**

**- రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న శ్రీనివాస రెడ్డి నియోజకవర్గానికి ఏం చేశారు**

5 కోట్ల ఆంధ్రుల "భవిష్యత్తుకు గ్యారెంటీ" ఇస్తూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినిపెస్టోను వివరిస్తూ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు నరసరావుపేట పట్టణంలోని స్థానిక 05 వార్డ్ క్రిస్టియన్ పాలెంలో ఇంటింటికి పర్యటిస్తూ మ్యానిఫెస్టోలోని హామీలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ నాలుగేళ్ల పాలల్లో అవినీతి తప్ప అభివృద్ధి లేదని నాలుగేళ్ల పాలనలో వైసీపీ గుండాలు నరసరావుపేటను 40



ఏళ్ల దోపిడీ చేశారని చదలవాడ ఆరోపించారు. ల్యాండ్,శాండ్, వైన్,మైన్,డ్రగ్స్,గంజాయి,గుట్కా రేషన్ మాఫియాతో జగన్మోహన్ రెడ్డి రాజ్యం పగటి దొంగలకు భోజ్యంగా మారిందని మండిపడ్డారు. రెండు సార్లు నరసరావుపేట ఎమ్మెల్యేగా ఉన్న గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గానికి ఏమి చేశారో అని ప్రజలు ప్రశ్నించాలని కోరారు.

# జగన్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడింది: ముద్దరబోయిన

అధికారంలోకి రావడానికి ఒక్క నిజం కూడా చెప్పకుండా అబద్ధాలతో ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి రికార్డు సృష్టించారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. చాట్రాయి మండలం, ఆరుగొలను పేట గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు అప్పులు తీసుకొచ్చి సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని చెబుతుందని కానీ ప్రజలను అడ్డం పెట్టుకొని ప్రజాధనాన్ని జగన్ రెడ్డి తన అనుచరుల కంపెనీకి దోచిపెడుతున్నారన్నారు. అమ్మ ఒడి కింద లాప్టాప్‌లు ఇచ్చిన ప్రభుత్వ ఆధీనంలో మద్యం దుకాణాలు తెరిచిన మైనింగ్ శాఖలోనూ జగన్ రెడ్డి అనుచరులు అడ్డగోలుగా దోచుకుంటున్నారన్నారు. ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందని వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ మే అని అన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని సమానంగా చేసి చూపగల వ్యక్తి చంద్రబాబు ఒక్కరే అన్నారు. అన్నదాతకు



సంవత్సరానికి 20000 ఇవ్వడంతో పాటు మహిళా అభివృద్ధికి చంద్రన్న మహాశక్తి నీ ప్రకటించారన్నారు. ఇందులో భాగంగా తల్లికి వందనం కింద చదువుకుంటున్న ప్రతి చిన్నారికి 15000 అందించడంతో పాటు, దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లను సంవత్సరానికి ఉచితంగా అందిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ రాష్ట్రంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇస్తే చంద్రన్న మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఇక నియోజకవర్గంలో గత ఎన్నికల్లో చింతలపూడి ఎత్తిపోతల పథకం కడతానని హామీ ఇచ్చిన ప్రజా ప్రతినిధులు దాన్ని రద్దు చేస్తుంటే ఎందుకు మాట్లాడలేదు అన్నారు. అధికారంలోకి వచ్చేందుకు అధికార పార్టీ నాయకులు తిరిగి ఏమైనా హామీలు ఇస్తారని అవన్నీ ఫేక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని చింతలపూడి ఎత్తిపోతలను చేపట్టి మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పక్కా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకు పంట ప్రోత్సహకాలతో పాటు సబ్సిడీపై ఐందు సేద్యం,రైతు రథాలు పున ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, చాట్రాయి మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పలగాని దుర్గారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈడ శ్రీనివాసరావు, ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, మాదాసు చంద్రకళ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బాణావతు బద్రు నాయక్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల సత్యనారాయణ (నాని), రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి గద్దె రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# అగ్గిపెట్టె ఇళ్లు - అప్పుల్లో పేదలు- సెంటు పట్టాలో రూ.7 వేల కోట్ల లూటీ

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. 28 లక్షల గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇస్తామని హామీ - 4 ఏళ్లలో 3.68 లక్షల గృహాలు 14.04.2023 నాటికి నిర్మించారు. ప్రభుత్వమే నిర్మించి ఇస్తానన్న హామీపై మాటతప్పి, మడమ తిప్పి మోసం చేశారు - లబ్ధిదారులే స్వంతంగా నిర్మించుకో మని బలవంతం చేస్తూ పేదల్ని అప్పులపాలు చేస్తున్నారు. పట్టాలు రద్దు చేస్తామని బెదిరిస్తున్నారు. | 1. చంద్రన్న 5 ఏళ్ల పాలనలో 12.56 లక్షల గృహాలు నిర్మించారు.<br>ఎ) గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన గృహాలు 7,76,456<br>బి) పట్టణ ప్రాంతాల్లో నిర్మించినవి 2,62,216<br>సి) గతంలో ఆగిపోయిన వాటిని తిరిగి నిర్మాణం చేసిన గృహాలు 2,17,375<br>12,56,041 |
| 2. సెంటు పట్టాలో అగ్గిపెట్టెలాంటి ఇంటి నిర్మాణం - సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు లూటీ చేసిన జగన్‌రెడ్డి ముఠా. | 2. టీడీపీ ప్రభుత్వం 2 సెంట్లు పట్టా ఇచ్చింది - పేదలపై భారం పడకుండా షేర్‌వాల్ టెక్నాలజీతో మంచి గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇచ్చింది. |
| 3. గృహ నిర్మాణానికి జగన్‌రెడ్డి ప్రభుత్వ నిధులు సున్నా - కేంద్రం ఇచ్చే రూ.1.80 లక్షలతోనే లబ్ధిదారుడు గృహం నిర్మించుకోవాలి - భారతీ సిమెంట్ ధర, ఇసుక, స్టీల్ ధరలు ఆకాశానికి పెంచారు - పేదల్ని అప్పుల పాలు చేస్తున్నారు. | 3. చంద్రన్న ప్రభుత్వం కేంద్ర నిధులకు అదనంగా ఒక్కొక్క లబ్ధిదారునికి కేంద్రం ఇచ్చేదానికి అదనంగా ఒక్కొక్క గృహ లబ్ధిదారునికి గరిష్ఠంగా రూ.1.50 లక్షల సాయం అందించడమైంది - కనుక పెరిగిన ధరలకనుగుణంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం రూ.2 లక్షలు అదనంగా అందించాలని టీడీపీ డిమాండ్. |
| 4. సెంటు పట్టా పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర పేదల అసైన్‌మెంట్ భూములు 18 వేల ఎకరాలకు పైగా బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. | 4. భూమి కొనుగోలు పథకం క్రింద 5 వేల ఎకరాలు పట్టా భూములు కొని చంద్రన్న దళిత, బలహీనవర్గాలకు ఇచ్చారు. అసైన్‌మెంట్ భూములకు కూడా రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించారు. |
| 5. ఓటీయస్ పేరుతో వేల కోట్లు బలవంతపు వసూళ్లు చేశారు - టీడీపీ ప్రభుత్వం నిర్మించిన 2.62 లక్షల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయలేదు - జగన్‌రెడ్డి తండ్రి పాలనలో 14 లక్షల ఇళ్లు నిర్మించకుండానే నిర్మించినట్టు రికార్డులు సృష్టించి రూ.4 వేల కోట్లు లూటీ చేశారు - జగనన్న ఇళ్ల స్కీమ్ కూడా భారీ స్కామ్ కోసమే. | 5. టీడీపీ ఆవిర్భావానికి ముందునాటి ప్రభుత్వాలు ఇంటి నిర్మాణానికి 4 తడికెలు, 6 ఎదరుబొంగులు, 20 తాటాకులు ఇచ్చి గుడిసెలు వేయించేవారు - టీడీపీ వచ్చిన తరువాతే పక్కా ఇళ్ల నిర్మాణం ప్రారంభమయ్యింది. అగ్గిపెట్టెల ఇళ్ళ స్థానంలో నివాసయోగ్యమైన, దృఢమైన, గేటెడ్ కమ్యూనిటీని తలపించే ఇళ్ళను చంద్రన్న నిర్మించారు - పేదలకు ఒక మంచి ఆస్తిని కల్పించడమైంది. |

తీర్మానం:-

ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం చేయడమే తెలుగుదేశం పార్టీ విధానం. కాంక్రీట్ శ్లాబ్‌తో దేశంలోనే మొట్టమొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టాం. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను పేదలకు వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని టీడీపీ డిమాండ్ చేస్తున్నది. అధికారంలోకి రాగానే హౌసింగ్ ఫర్ ఆల్ అనే విధానంతో పనిచేస్తామని ఈ మహానాడు ద్వారా తీర్మానం చేస్తున్నాం.

చైతన్యరథం

# దగా పడిన రైతన్నలకు అండగా తెలుగుదేశం

▼ చంద్రబాబు చిత్రపటానికి పామాయిల్ గింజలతో అభిషేకం చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



తెలుగుదేశం పార్టీ మహానాడులో భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రకటించిన మేనిఫెస్టోలో "అన్నదాత"పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన నేపథ్యంలో ఆయనకు కృతజ్ఞతగా ఈరోజు ఉదయం కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పామాయిల్ గింజలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు నేడు దీనస్థితిలో ఉన్నారని ఒకవైపు ప్రకృతి విపత్తులు, మరొకవైపు జగన్ రెడ్డి అలసత్వంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ పరిస్థితిలో జగన్ రెడ్డి రైతు వ్యతిరేక విధానాలు ఎండగట్టడంతో పాటు .. వారిలో ఆత్మవిశ్వాసం నింపి వ్యవసాయ రంగాన్ని, రైతులను ఆదుకునేందుకు చంద్రబాబు నాయుడు అన్నదాత పథకాన్ని తీసుకువచ్చారని రైతన్నలకు నిరంతరం అండగా ఉండటమే చంద్రన్న ఆశయమని అన్నారు. గ్రామ ప్రముఖులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో రుణమాఫీ, అన్నదాత సుఖీభవ ద్వారా ఒక్కో రైతుకు 1,15,000 రూపాయల లబ్ధి పొందారని,రాష్ట్రవ్యాప్తంగా 55 లక్షల మంది రైతులకు 15,279 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. వీటిని జగన్మోహన్ రెడ్డి రద్దుచేసి రైతు భరోసా పేరుతో రైతులను దగా చేశారని చంద్రన్న రైతు రథం పథకం ద్వారా గత ప్రభుత్వ హాయంలో 23 వేల ట్రాక్టర్లు రైతులకు ఇవ్వగా జగన్ రెడ్డి ఇచ్చింది కేవలం ఈ నాలుగు సంవత్సరాలలో 6000 ట్రాక్టర్లు మాత్రమే అని. కృష్ణ, గోదావరి, తుంగభద్ర నదీ జలాల్లో రాష్ట్ర నీటి హక్కుల్ని జగన్ రెడ్డి కేంద్రానికి, కర్ణాటక కు దారా దత్తం చేసి పోలవరం ప్రాజెక్టు ను నీరుగార్చరని, సాగునీటి ప్రాజెక్టులపై చంద్రన్న 68 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల ఎకరాలు నూతనంగా సాగులోకి తేసుకువొస్తే జగన్ రెడ్డి 25 వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎకరా కూడా సాగులోకి తీసుకురాలేదని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పుసు లూరు లక్ష్మీనారాయణ, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మొవ్వ వేణు గోపాల్, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కసుకుర్తి అర్జునరావు, కనకవల్లి శేషగిరిరావు, లంక రంగా రావు, వెనిగళ్ళ శ్రీనివాసరావు, కసుకుర్తి వేణుబాబు,నేరుసు తాతయ్య, పుసులూరు గాంధీ,కొలుసు గంగాజలం, కాట్రు రామ కృష్ణ, నత్తా అబ్రహం పాల్గొన్నారు.

# కిట్లలో కిటుకేంది జగన్‌రెడ్డి

▲ నాణ్యతలేని కిట్ల పంపిణీతో అవస్థలు పడుతున్న విద్యార్థులు

▲ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టీడీపీ నేత ఎం. ధారునాయక్



జగనన్న విద్యా కానుక పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సరఫరా చేస్తున్న కిట్లలో ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు లేవని, ముఖ్యమంత్రి తానే స్వయంగా ప్రకటించినట్లు 100 కోట్లను మించిన టెండర్లన్నీ జ్యుడీషియల్ రివ్యూకు పంపాల్సి ఉండగా కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన కారణంగా అలాంటి రివ్యూ ఏది లేకుండానే కాంట్రాక్టులు అప్పగించడం లంచాల కోసమేనన్న విషయం అర్థమవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎం. దారునాయక్ ఆక్షేపించారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సిబిఐ సోదాలను ఎదురుకుంటున్న బైజూస్ సంస్థతో చేసుకున్న ఒప్పందం మేరకు కంటెంట్ కోసం రూ.22 కోట్లు ఆ సంస్థకు చెల్లించడం ప్రజాధనాన్ని వృధా చేయడమేనన్నారు. క్షేత్ర స్థాయిలో మేము స్వయంగా అనేక మంది ఉపాధ్యాయులతోనూ మరియు విద్యార్థుల తల్లిదండ్రులతోనూ సంప్రదించగా జగనన్న విద్యాకానుక కిట్లలో కేవలం యూనిఫాం గుడ్డ మాత్రమే ఇచ్చారని, తామే సొంతంగా టైలరింగ్ ఖర్చులు భరించలాని తల్లిదండ్రులు వాపోతున్నారని తెలిపారు. అలాగే బూట్లు ప్రతి సంవత్సరం తాము పక్కాగా కొలతలు తీసి పంపినప్పటికీ సగం మంది పిల్లలకు కూడా సరైన సైజులు రాక తల్లిదండ్రుల చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఉపాధ్యాయుల కూడా ఆవేదన చెందుతున్నారని అన్నారు. స్వయంగా ఆడిట్ విభాగమే విద్యార్థుల సంఖ్యను భారీగా పెంచేసిందని, విద్యాశాఖ అడ్డగోలుగా వ్యవహరించిందని నిగ్గు తేల్చడం ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట అని ఆయన పేర్కొన్నారు.

# వడ్డీతో రెన్యువల్ చేయాలి : టీడీపీ నేతల డిమాండ్



"తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు గుడిబండ మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ నందు క్రాప్ లోన్లు వడ్డీతో రెన్యువల్ చేయాలని బ్యాంక్ మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందించడం జరిగినది అసలు వడ్డీ కట్టించుకోవడం వలన దళారులకు ఉపయోగముంది రైతులు తీవ్ర నష్టపోతున్నారు కావున వడ్డీతో మాత్రమే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప మాజీ హాస్పిటల్ కమిటీ ఛైర్మన్ శివకుమార్ జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్ శ్రీ సత్య సాయి జిల్లా తదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరికెర స్వామి శంకర గల్లు సర్పంచ్ నరేంద్ర కుమార్ రైతులు గోవిందరాజు హనుమంతరాయప్ప క్రిష్టప్ప గౌస్ పీర్ బండయ్య రుద్రముని జనార్ధన్ లోకేష్ నిరంజన్ అజ్గర్ నాగరాజు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడికి గురైన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి



కొత్తపేట మండలం - అవిడె గ్రామం



రావుపాలెం మండలం - గోపాలపురం గ్రామం

ధాన్యం కొనుగోలు సంబంధించి రైస్ మిల్లులు వద్ద దోపిడీ గురైన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని కొత్తపేట తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. పంట మునిగింది పరిహారం అందించండి కార్యక్రమంలో భాగంగా కొత్తపేట మండలం అవిడి, రావుల పాలెం మండలం ఈతకోట, గోపాల పురం, ఆత్రేయపురం మండలం గ్రామాలలో పంట నష్టాలు సంబంధించి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు సూచనలు మేరకు రైతుల నుండి టీడిపి రైతు విభాగం వివరాలను సేకరించింది.. సాగుచేసిన భూమి, పండిన పంట పంట, నష్టం, హమాలి ఖర్చులు, రవాణా ఖర్చులు,కల్లం ఖర్చులు వివరాలను దరఖాస్తు ద్వారా సేకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, గుత్తుల పట్టాభిరామారావు తదితరులు పాల్గొన్నారు.

# మన లక్ష్యం.. ధర్మవరంలో టీడీపీ జెండా ఎగరవేయడమే

- ఎన్ని ఇబ్బందులు వచ్చినా చాలా మంది పార్టీని వీడలేదు
- మినీ మేనిఫెస్టోను జనంలోకి తీసుకెళ్లే బాధ్యత సెక్షన్ ఇన్చార్జిలదే
- తటస్థులంతా టీడీపీ వైపే చూస్తున్నారు..వారిపై దృష్టి సారించండి
- పార్టీ శ్రేణులకు ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ దిశానిర్దేశం



మన అందరి లక్ష్యం ఒక్కటే కావాలి.. ధర్మవరంలో టీడీపీ జెండా ఎగరాలి.. రాష్ట్రంలో మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి.. ఇందుకోసం మనం కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ దిశానిర్దేశ్యం చేశారు. ధర్మవరంలోని పార్టీ కార్యాలయంలో రూరల్ మండల నాయకులతో ఆయన సమావేశమ య్యారు. ఈ కార్యక్రమంలో 50ఇళ్లకు ఒకరు చొప్పున నియమితులైన సెక్షన్ ఇన్చార్జిలకు శ్రీరామ్ కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా మహానాడు వేదికగా చంద్రబాబు విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టో గురించి వివరించారు. ఈ మ్యానిఫెస్టోలో చెప్పిన పథకాలు అన్ని వర్గాలను ఆకర్షించే విధంగా ఉన్నాయన్నారు. ఇందులో మహాశక్తి పేరుతో మహిళలకు, విద్యార్థులకు, గృహిణులకు, ప్రతి ఆడబిడ్డకు నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, యువగళం నిధి పేరుతో ప్రతి నిరుద్యోగికి నెలకు 3వేలు, 20లక్షల ఉద్యోగాలు, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు, ఇంటింటికీ సురక్షిత మంచినీరు, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, పూర్ టూ రిచ్ పథకాలు ఉద్దేశ్యం ఏంటి.. దాని వలన ఏ విధంగా లబ్ధి జరుగుతున్నది వివరించారు. ముఖ్యంగా మహిళలను, రైతులను, యువతను దృష్టిలో ఉంచుకుని ఈ పథకాలను తీసుకొచ్చారని.. ఇప్పటికే ఇవి జనంలో బాగా చర్చకు దారి తీశాయన్నారు. అయితే వీటిని గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించి.. ఈ పథకాల గురించి వివరించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వీటిని వివరించాలని సూచించారు. మరోవైపు ధర్మవరం నియోజకవర్గంలో పార్టీ ఓటమి తరువాత చాలా మందికి ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా.. కేసులు వెంటాడినా పార్టీ జెండా మాత్రం పక్కన పెట్టలేదన్నారు. అంతకష్టపడి బాధలు పడుతూ పార్టీకోసం ఉన్నారని.. వారిని ఎప్పటికీ మర్చిపోమన్నారు. మరో ఆరేడు నెలలు మనం ఇలానే గట్టిగా నిలబడితే రానున్న కాలం మనదేనన్నారు. చాలా మంది తటస్థులు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని.. అలాంటి వారిని పార్టీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించాలన్నారు. వారికి మనం ధైర్యం ఇవ్వాలని.. ఏ కష్టం వచ్చినా.. మేము అండగా ఉంటామనే భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఇటీవల ఓటరు జాబితాలో చాలా అవకతవకలకు పాల్పడుతున్నారని.. టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని.. వాటి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వహించవద్దని.. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే వరకు విశ్రమించవద్దని శ్రీరామ్ సూచించారు.

## మేనిఫెస్టోలోని పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా కృషి చేయాలి : కన్నా



మహానాడు వేదికగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మొదటి విడత మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకువెళ్లాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ కోరారు. శుక్రవారం రాజుపాలెం టీడీపీ మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు అధ్యక్షతన మండల టీడీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా  పాల్గొన్నారు. టీడీపీ విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టోలోని పథకాలు పేద, మధ్యతరగతి వారికి మేలు చేస్తాయన్నారు. భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో మినీ మేనిఫెస్టోని చంద్రబాబు ప్రకటించారు. మహాశక్తి పథకంలో భాగంగా ఏడాదికి 3 సిలిండర్లు. మహిళలకు జిల్లాల పరిధిలో ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. నిరుద్యోగులకు రూ.3 వేలు నిరుద్యోగభృతి. పేదలను ధనవంతులు చేయడం కాన్సెప్ట్‌తో.. ఐదేళ్లలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేయడం. బీసీలకు రక్షణ చట్టం. "ఇంటింటికీ మంచి నీరు" పథకం. అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి రైతుకు ఏడాదికి 15,000 రూపాయల ఆర్థిక సాయం. ప్రతి కుటుంబంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు "స్త్రీనిధి" కింద నెలకు 1500 రూపాయలను నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు. 'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15,000. ప్రతి నిరుద్యోగికి 'యువగళం నిధి' కింద నెలకు 3000 రూపాయలను ఇస్తాం." అని కన్నా తెలిపారు.

## నారా లోకేష్ బహిరంగ సభకు భారీగా తరలిన టీడీపీ నేతలు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేలూరు కేశవ చౌదరి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా భారీ వాహనాల్లో బయలు దేరిన నాయకులు, కార్యకర్తలు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలంలో యువ గళం పాదయాత్ర జరుగుతున్న  సందర్భంగా మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు రామ నారాయణ రెడ్డి పిలుపుతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ నిర్వహించిన బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేలూరు కేశవ చౌదరి ఆధ్వర్యంలో చేజర్ల మండలం నుండి భారీ వాహనాలలో తరలి వెళ్లారు.





## కందుకూరులో టీడీపీలో చేరిన 19 కుటుంబాలు



కందుకూరు నియోజకవర్గంలో అధికార వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు ఊపందుకున్నాయి. తెలుగుదేశం పార్టీ పై నమ్మకం, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ఇస్తున్న భరోసాతో, పలువురు నేతలు టీడీపీలో చేరేందుకు ముందుకు వచ్చారు. తాజాగా ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీ పరిధిలోని చైతన్యనగర్ లో 19 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయుడు రాము, సైకం రవికుమార్, అప్పాడి గణేష్, పిన్ని మహేష్, కొక్కిలిగడ్డ శ్రీహరి, గొల్లపోతు సాయి, గొల్లపోతు శ్రీను, గొల్లపోతు సారథి, సింగోతు శివాజీ, సింగోతు రాము, గొల్లపోతు బాలాజీ, నాయుడు సాగర్, నాయుడు వెంకట్, సింగోతు జయరాం, సింగోతు హరిప్రసాద్, అప్పాడి శ్రీను, సైకం కిరణ్ కుమార్, గొల్లపోతు పవన్ కుమార్, కొక్కిలిగడ్డ తేజ కుటుంబాలు టీడీపీలో చేరాయి. నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరిన వారికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, పార్టీలోని నేతలతో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని  సూచించారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారంతా నాగేశ్వరరావుకి తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, సీనియర్ నాయకులు పోలుబోయిన శ్రీను, బంగారురెడ్డి, పిగిలి శ్రీను, మెట్టా శ్రీనివాసరెడ్డి, సంకే బాలచందర్రావు, బాలమురళి, వల్లభుని రమణయ్య, కోటేశ్వరమ్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

చైతన్యరథం

# నారా లోకేష్ సహకారంతో టిడ్కో గృహాలకు తాగునీరు సరఫరా

▼ రెండు మంచినీటి ట్యాంకర్లను పంపించి మొత్తం 5 ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్
▼ నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియయజేసిన టిడ్కో గృహాల నివాసితులు

మంగళగిరి టిడ్కో గృహ సముదాయంలో తాగునీటిని సరఫరా చేసే మోటార్ మరమ్మత్తులకు గురి కావడంతో తాగునీటికి అంతరాయం ఏర్పడింది. దీనితో తాగునీటి కోసం టిడ్కో గృహాల నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. శుక్రవారం నాడు జలధార పేరుతో రెండు మంచినీటి ట్యాంకర్లను పంపించి మొత్తం 5 ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్లను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్ కు టిడ్కో గృహ సముదాయంలోని నివాసితులు ధన్యవాదములు తెలిపారు. మంచి



నీటి పునరుద్ధరణ జరిగే వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు తెలియజేశారు.

## చిత్తూరు పార్లమెంట్‌కి ఎంపీ రెడ్డప్ప చేసింది శూన్యం..

# అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా..?

▼టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరిప్రసాద్

చిత్తూరు పార్లమెంటు ఎంపీగా ఎన్నికైన రెడ్డప్ప చేసిన అభివృద్ధి, సంక్షేమం శూన్యమని, నాలుగున్నర సంవత్సరాలలో చిత్తూరు సమస్యలపై పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించిన దాఖలాలు లేవని, నాలుగేళ్ల పాలనలో చిత్తూరు పార్లమెంట్ పరిధిలో రెడ్డప్ప చేసిన అభివృద్ధి ఎంటో వివరిస్తూ శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము రెడ్డప్పకు ఉందా? అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ సవాల్ చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... వందే భారత ఎక్స్‌ప్రెస్ రైలు చిత్తూరు దాకా పొడిగించే సత్తా లేని వ్యక్తి రెడ్డప్ప అని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. చిత్తూరు కొత్త జిల్లా ఏర్పడినప్పటికి కేంద్రీయ విద్యాలయాన్ని స్థాపిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు కనీసం స్థలాన్ని కూడా సేకరించలేకపోయారని అన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో సరైన సౌకర్యాలతో పాటు అత్యవసర విభాగంలో అందించాల్సిన మందులు,



స్ట్రక్చర్లు, బెడ్లు, అంబులెన్సు లేకపోయినా పట్టించుకున్ననాధుడే లేరన్నారు. గతంలో చిత్తూరు ఎంపీగా ఉన్న దివంగత నేత శివప్రసాద్... చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలకు రెండు అంబులెన్స్ ఎంపీ నిధుల నుంచి కేటాయించిన విషయాన్ని సప్తగిరి ప్రసాద్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. చిత్తూరు పార్లమెంటు ఎంపీగా ఉన్న రెడ్డప్ప చేసిన అభివృద్ధి గానీ, గుర్తుండిపోయే విధంగా చేసిన ఏ సంక్షేమ పథకం గురించైనా గానీ, అభివృద్ధి కార్యక్రమం గానీ ఉంటే శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా? అని సవాల్ చేశారు.

ఈ సమావేశంలో వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, జిల్లా క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు గిరిబాబు, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఇంచార్జుల సమావేశం



పుట్టపర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుట్టపర్తి అర్బన్ రూరల్ మండలాల క్లస్టర్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లులు మరియు టిడిపి ముఖ్య నేతలతో సమావేశం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా పుట్టపర్తి అర్బన్ రూరల్ టిడిపి కార్యకర్తలకు నాయకులకు వచ్చే ఎన్నికలకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు.



నా జీవితంలో సింహాద్రి సత్యన్నారాయణని చూశాను, మండలి వెంకట కృష్ణారావుని చూశాను, మండలి బుద్ధప్రసాద్‌ని చూశాను. వాళ్ళ హయాంలో ఎక్కడా కూడా మట్టి అక్రమ రవాణా చూడలేదు. ఈసారి మాత్రం వైసీపీ పెద్ద తలకాయకు ఓటు వేశాను. మీకు ఓటు వేసినందుకు మాది మాకు.... నాలుగు సంవత్సరాల మూడు రోజుల పాలనలో ఏం చేశారు..? ఇంకా మీకు ఉన్నది తొమ్మిది నెలలు మాత్రమే.. అప్పుడు మేమేంటో చూపిస్తాం అంటూ నాగాయలంక మండల రైతు ఆవేదన.





ఇటీవల కాలు ప్రమాదం గురైన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రని ఒంగోలు నెల్లూరు పార్లమెంట్ కోఆర్డినేటర్ జీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పరామర్శించారు.

చైతన్యరథం

# తిరుపతిలో వరుస ప్రమాదాలు బాధాకరం

▲ ఆగమ శాస్త్రాలను అనుసరించి శాంతి హెూమాలు జరిపించాలి

▲ తిరుపతి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ సుగుణమ్మ డిమాండ్





ఆగమ శాస్త్రాలను అనుసరించి ప్రత్యేక శాంతి హెూమాలు, పూజలు నిర్వహించి తిరుపతి నగరం మొత్తాన్ని కూడా శాంతి వచనం చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గంగమ్మతల్లి జాతరలో చోటుచేసుకున్న అపస్మృతులు, శాస్త్రబద్ధంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించాల్సిన కృతువులు చేపట్టకపోవడం వల్లే తిరుపతి నగరంలో వరస ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయని తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మన్నూరు సుగుణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అగ్ని ప్రమాదానికి గురైన గోవిందరాజుల స్వామీ గుడి ప్రాంతాన్ని ఆమె పరిశీలిం చారు. అనంతరం సుగుణమ్మ మాట్లాడుతూ... దేవదేవుడి విగ్రహాలు, ఫోటోలు తయారు చేసే దుకాణం మంటల్లో కాలిపోతుంటే చర్యలు తీసుకోవాల్సిన వారు ఎగతాళిగా మాట్లాడటం దారుణమన్నారు. తిరుపతిలో ఇటీవల గోవిందరాజు స్వామి గుడి ఆవరణలో భారీ రావి వృక్షం పడిపోవడం, తాజాగా అదే ఆలయ ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడం చూస్తుంటే ఆందోళన కలుగుతుందన్నారు.

ఇటీవల రావి వృక్షం కూలిన ఘటనలో ఒక వ్యక్తి చనిపోవడం బాధాకరమని, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆగమశాస్త్రాల ప్రకారం చేపట్టాల్సిన సంప్రోక్షణ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడం వల్లే వరస ప్రమాదాలకు కారణం అవుతున్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలతో కూడిన ఈ అంశంలో అధికారులు వెంటనే కలగజేసుకుని శాంతి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నగరపాలక సంస్థ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సుగుణమ్మ డిమాండ్ చేశారు.

అగ్ని ప్రమాద ఘటనపై టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు.

# వైసీపీ పాలనలో అరాచక శక్తుల అడ్డాగా మారిన ఏపీ

▼ టిడిపి రాష్ట్ర కార్యదర్శి , తిరుపతి,సత్యవేడు నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకులు వెంకిటీల సురేంద్ర కుమార్



జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటినుండి రాష్ట్రము నేరస్థుల, అరాచకశక్తుల అడ్డాగా మారిపో యిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి , తిరుపతి,సత్యవేడు ఏసీల రాష్ట్ర పరిశీలకులు వెంకిటీల సురేంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వైపు ముఖ్యమంత్రి , పాలకులు విధ్వంసపాలకు , కక్ష సాధింపులకు పాల్పడు తుంటే మరో ప్రక్క ప్రభుత్వ అండ , ఉదాసీనతతో నేరస్థులు, అరావకశక్తులు , మాఫియాలు , భూ కబ్జా దారులు ఇష్టారీతిన పేట్రేగిపోతున్నారు. పోలీసు చట్టం అంటే భయం లేకుండా విచ్చలవిడిగా నేరాలకు పాల్పడుతున్నారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోతున్నది. రోడ్ల మీదనే హత్యలు, చంపే స్తామని చెప్పి ట్రాక్టర్‌తో తొక్కించి చంపేస్తున్నారు. చంపేసి డోర్ డెలివరీ చేస్తున్నారు. భూ కబ్జాలు చేస్తున్నారు. గ్రానైట్ , ఇసుక మట్టి లాంటి సహజ వనరులను కొల్లగొట్టి అక్రమ రవాణా చేస్తున్నారు. మద్యం మాఫియా కు అడ్డేలేకుండా పోయింది. రోడ్లను త్రవ్వి కంకరను దోచుకుంటు న్నారు. విశాఖపట్నం అరాచక శక్తుల అడ్డాగా మారింది అని కేంద్ర హెూమ్ మంత్రి ప్రకటించి వారం గడవకముందే సాక్షాత్తు వై కా పా ఎంపీ కుటుంభ సభ్యులను వారి ఇంటిలోనే బంధించి , హింసించి వారిద్వారానే ఆడిటర్‌ను పిలిపించుకొని రూ .కోటి పైగా డబ్బులు , నగలు ను దోచుకొని వారి ఇంటిలోనే రెండు రోజులు మకాంపెట్టి కిడ్నాపు చేశారంటే కిడ్నాఫర్లు ఎంతగా బరితెగించారో స్పష్టమవుతోందన్నారు. ముఖ్యమంత్రి . పాలకులు అనుచరిస్తున్న విధానాల మూలంగానే రాష్ట్రంలో ఇలాం టి దారుణ పరిస్థితులు ఏర్పడ్డాయి. గత టిడిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని ఇప్పుడున్న పోలీసు అధికారులు, సిబ్బందే నేరస్తులను, అరాచక శక్తులు, మాఫియాల ఆగడాలను అడ్డుకొని శాంతిభద్రతలను అదుపులో ఉంచేవారు , ఆ స్వేచ్ఛ పోలీసు శాఖకు యుండేది. ఇప్పటి వైసీపీ పాలనలో అదే పోలీసు వ్యవస్థ ఏమి చేయలేని స్థితిలో యుంది. ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ప్రజా పోలీసింగ్ కు కాకుండా రాజకీయ పోలీసింగ్‌కు వాడుకొంటున్నది. అందుకే అరాచక శక్తులు, నేరస్తులు విచ్చలవిడిగా బారి తెగిస్తున్నారు. ఇక ప్రజలే ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాష్టాన్ని , ప్రజలను కాపాడుకోవాలని ఆయన సూచించారు.

# అక్రమ కేసుల నమోదుపై పుట్టా ఆగ్రహం

- మైదుకూరు పోలీసుల తీరుపై ధ్వజం



ఈ నెల 2,3,4 తేదీలలో మైదుకూరులో జరిగిన యువగళం పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై పోలీసులు అక్రమ కేసులు పెట్ట డంపై మైదుకూరు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఏకపక్షంగా టిడిపి నేతల పై కేసులు నమోదు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడారు. మైదుకూరులో 3 వ తేదీ యువ గళం పాదయాత్ర సందర్భంగా నిర్వహించిన సభ వద్ద టిడిపి నేతలు, కార్యకర్తలు మున్సిపాలిటీకి డబ్బులు చెల్లించి, వ్యాపారుల అనుమతితో నిబంధనల ప్రకారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే పోలీసులు వైకాపా నేతల ఫిర్యాదుతో తనపై, టిడిపి నేతలపై అక్రమంగా రెండు కేసులు నమోదు చేసారన్నారు. ఈ కేసులపై హైకోర్టును సంప్రదించగా ఒక కేసును కొట్టివేయడం తో పాటు మరో కేసుపై స్టే విధించిందని పేర్కొన్నారు. అక్రమకేసులకు తాము భయపడమని వెల్లడించారు. మైదుకూరు డిఎస్పీ, సీఐ లు నిష్పాక్షపాతంగ వ్యవహరించాలని లేని పక్షంలో వారిపై చట్ట పరంగా ప్రైవేట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. టిడిపి నేతలు ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేయకుండా వైకాపా తొత్తుల్లా పోలీసులు వ్యవహరించడం తగదని హితవు పలికారు. పోలీసు అధికారులు చట్టపరంగా వ్యవహరించని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

# గుంతలకు తట్టెడు మట్టి వేయలేని వైసీపీ ప్రభుత్వం : ఆనం




నెల్లూరు యువగళం బహిరంగ సభలో ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా గుంతలకు తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదని ఆనం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని, అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోతే పట్టించుకునే పరిస్థితి లేదని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, ఇది విధ్వంసకర ప్రభుత్వం వీరికి కట్టడం చేతకాదని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ప్రజల చేతుల్లోనే ఉందని, ఇప్పటికైనా ప్రజలు స్పందించి రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు.

చైతన్యరథం

# ఎవరైనా ముసలోడు కాకుండా ఉంటారా..జగన్!

- చంద్రబాబును ముసలోడని కొడాలి నాని పదే పదే మాట్లాడటం దుర్మార్గం
- సభ్యసమాజం సిగ్గుపడేలా వ్యాఖ్యలు
- ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నేతపై అనుచిత విమర్శలు
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



చంద్రబాబును ముసలోడ, ముసలోడా.. అని కొడాలి నాని మాట్లాడుతుంటే సభ్య సమాజం సిగ్గుపడుతోందని. ఇంకొకసారి చంద్రబాబును అలా అంటే చూస్తూ ఊరుకోమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చంద్రబాబు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారని చంద్రబాబు ఒకవైపు అనేక సంక్షేమ పథకాలు ఇస్తూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధి చేస్తారని ప్రజలందరూ తెలుసుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన వ్యక్తి ఎవరు అంటే అది చంద్రబాబే అని ప్రజలందరికి తెలిసిందని అందుకే ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చారని. తెలుగుదేశం అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్య తీరుస్తారని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని ఆయన తెలిపారు. ఒకసారి ఆలోచించండి. చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చూసి వైసీపీ నాయకులకు , మంత్రులకు వెన్నులో వణుకు ప్రారంభమైందని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం. మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్ లు ఉచితంగా ఇవ్వడం. పేదవారిని ధనికులుగా మార్చడమే చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. ఎంపి నందిగామ సురేష్, కొమ్మూరి కనకారావులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి. చంద్రబాబు, లోకేశ్ లపై ఎంపి నందిగామ సురేశ్, కొమ్మూరి కనకరావులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని పాతర్ల రమేష్ అన్నారు. వైసీపీ మంత్రులు దళిత బానిసలులాగ తయారయ్యారని. రాజధానిలో అరటి తోటలను తగులబెట్టించారు. అమరావతిలో రాజధానిలో రోడ్డును తవ్వి కంకరను. మట్టిని అమ్ముకున్నది ఎవరు మీకు తెలియదా సురేశ్ అని ఆయనను ప్రశ్నించారు. అమరావతి కృష్ణాయపాలెం లో దళితులపై దళితులతోనే కేసులు పెట్టించి దళిత రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు. కాకినాడలో దళిత యువకుడు సుబ్రమణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ చంపి డోర్ డెలివరి చేసినా.. దళిత డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను చనిపోయే వరకు వేధించారని.. వరప్రసాద్ ను రాజమండ్రిలో శిరోముండనం చేసినా. చీరాలలో కిరణ్ ను పోలీసులు కొట్టి చంపినా, గుంటూరులో రమ్య అనే బిటెక్ దళిత విద్యార్థినిని కత్తులతో పొడిచి చంపినా వైసీపీలోని దళిత నాయకులు కనీసం నోరు మెదపలేదని ఆయన విమర్శించారు. నాలుగేళ్లల్లో రాష్ట్రంలో దళితులపై ఎన్ని దాడులు జరిగినా వైసీపీ దళిత మంత్రులుగానీ, నాయకులుగానీ నోరు మెదపకపోవటం విచారకరమన్నారు. చంద్రబాబును, లోకేశ్ ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు.

# సొమ్మొకడిది.. సోకొకడిది అన్నట్లుగా జగన్ తీరు

- చంద్రబాబు కట్టిన టిడ్కో ఇళ్లను సీఎం సిగ్గులేకుండా ఎలా ప్రారంభిస్తారు?
- టిడ్కో ఇళ్లపై ఉన్న రుణాల్ని ఇప్పటి వరకు ఎందుకు చెల్లించలేదు?
- నాలుగేళ్లలో రంగులు అద్దడం తప్ప... సాధించిన ఘనత ఏమైనా ఉందా?
- మన్నవ మోహనకృష్ణ




"ఎవరికో పుట్టిన బిడ్డకు తానే తండ్రిని అని చెప్పుకోవడం, సొమ్ము ఒకరిది... సోకు ఇంకొకరిది అన్నట్లుగా వ్యవహరించడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పరిపాటుగా మారిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నాలుగేళ్లలో జగన్ సాధించిన గొప్ప పని ఏంటంటే చంద్రబాబునాయుడు కట్టించిన టిడ్కో ఇళ్లకు బులుగు రంగులు అద్ది శునకానందం పొందడమే. ఇంతోటి దానికి వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రజాధనం వృధా చేశారు. ఎప్పుడో చంద్రబాబు హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులను అందించకుండా నాలుగేళ్లు పాటు పాడుపెట్టిన ముఖ్యమంత్రి జగన్... 2024 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు తాజాగా టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు." అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు కట్టించిన టిడ్కో ఇళ్లను ఆయన బాబుసొమ్ముతో కట్టించినట్టు సిగ్గులేకుండా ఎలా ప్రారంభించారు? అని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లపై ఉన్న రుణాల్ని చెల్లించని వైసీపీ ప్రభుత్వం, లబ్ధిదారులకు ఇళ్లు ఇస్తే రేపు బ్యాంకులు వారికి నోటీసులిస్తే వాటికి జగన్ ఏం సమాధానం చెబుతాడు? అని మోహనకృష్ణ నిలదీశారు. గుడివాడలో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవంలో జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం గుంటూరులో మన్నవ మోహనకృష్ణ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగనన్న ఇళ్ల స్కీమ్ కూడా భారీ స్కామ్ కోసమేనని... తాను అధికారంలోకి వస్తే 28 లక్షల గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇస్తోందని హామీ ఇచ్చిన జగన్... నాలుగేళ్లలో 3.68 లక్షల గృహాలు మాత్రమే కట్టారని అన్నారు. లబ్ధిదారులే సొంతగా ఇంటిని నిర్మించుకోవాలంటూ పేదల్ని బలవంతం చేస్తున్నారు. సెంటు పట్టాలో చేపట్టిన అగ్గిపెట్టెలాంటి ఇంటి నిర్మాణాలు శోభనానికి కూడా పనికిరావని సొంతపార్టీ నేతలే విమర్శలు చేస్తూంటే... జగన్ మాత్రం పేదల్ని ఉద్ధరించినట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సెంటు పట్టాల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర పేదల అసైన్మెంట్ భూములు 18 వేల ఎకరాలకు పైగా బలవంతంగా స్వాధీనం చేసుకోవడంతో పాటు రూ.7 వేల కోట్లు లూటీ చేశారు. ఓటీయస్ పేరుతో వేల కోట్లు బలవంతపు వసూళ్లు చేయడమే కాకుండా... టీడీపీ ప్రభుత్వం నిర్మించిన 2.62 లక్షల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయకుండా పాడుపెట్టారు. జగన్‌రెడ్డి తండ్రి పాలనలో 14 లక్షల ఇళ్లు నిర్మించకుండానే నిర్మించినట్టు రికార్డులు సృష్టించి రూ.4 వేల కోట్లు లూటీ చేశారని మన్నవ ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలోకి వచ్చాకే పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందన్నారు. అగ్గిపెట్టెల ఇళ్ల స్థానంలో నివాసయోగ్యమైన, ధృఢమైన, గేటెడ్ కమ్యూనిటీని తలపించే ఇళ్లను చంద్రన్న నిర్మించి.... పేదలకు ఒక మంచి ఆస్తిని కల్పించారు. ముఖ్యమంత్రి ప్రతిసారి బహిరంగ సభల్లో టీడీపీ అధినేతపై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని, దుష్ట చతుష్టయం అంటూ మాట్లాడటం దారుణమన్నారు. జగన్‌ను మించిన పెత్తందారి, దోపిడీదారుడు ఎవరూ ఉండరని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.





మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మచిలీపట్నం 45వ డివిజన్లో కొనసాగుతున్న 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం.

# విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

- అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబునాయుడు
- అవినీతి, దోపిడికి నిలువుటద్దం జగన్ రెడ్డి
- మా నేతను విమర్శించే అర్హత జగన్‌కు లేదు
- మాజీ మంత్రి పీతల సుజాత



అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచి వ్యక్తి చంద్రబాబునాయుడు. అవినీతి, అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచి వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి.... ఇద్దరికి నక్కకి నాగలోకానికి మధ్య ఉన్నంత తేడా ఉంది. ప్రజాధనం దోచుకుని 16 నెలల పాటు చిప్పకూడు తిన్న వ్యక్తి చంద్రబాబు వ్యక్తిత్వాన్ని విమర్శించడం దారుణమని టీడీపీ మహిళా నేత, మాజీ మంత్రి పీతల సుజాత ఆగ్రహం వ్యక్తం చేశారు. దోచుకున్న వందల కోట్ల ఖర్చుతో ఒక వైపు ఐ ప్యాక్ టీమ్, మరోవైపు బ్లూ మీడియాని అడ్డుపెట్టుకుని టీడీపీ అధినేతపై నిత్యం విషప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆమె... టీడీపీ హయాంలో కట్టిన లక్షలాది టిడ్కో గృహాలు లబ్ధిదారులకు ఇవ్వకుండా పాడుబెట్టారని అన్నారు. నాలుగేళ్లగా టిడ్కో గృహాలు లబ్ధిదారులకు మంజూరు చేయకుండా వైసీపీ జెండా రంగులు అద్ది ప్రజాధనం వృధా చేశారని అన్నారు. పేదలకు తామేదో లబ్ధి చేస్తున్నట్లు కలరింగ్ ఇస్తూ శనివారం గుడివాడలో ప్రచార్బాటం షో నిర్వహించారని మండిపడ్డారు. టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవంలో జగన్‌రెడ్డి ప్రసంగం దారుణంగా ఉందని, ఆయన చెబుతున్న మాటలు వినలేక లబ్ధిదారులు పారిపోతున్నారని అన్నారు. ఓటమి భయంతో టీడీపీపై పసలేని ఆరోపణలు చేస్తూ జిద పలుకులు పలుకుతున్నారని, లక్షల కోట్ల ప్రజాధనం దోచుకున్న వ్యక్తి పేదవాడు ఏవిధంగా అవుతాడో చెప్పాలన్నారు. జగన్‌రెడ్డిని మించిన పెత్తందారుడు ఈ రాష్ట్రంలోనే లేడని, ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ... రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక, ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పలేక... తల్లికి, చెల్లికి న్యాయం చేయలేక, బాబాయి ఆత్మకు శాంతి చేకూర్చలేక ఫ్రస్టేషన్‌లో చంద్రబాబును నోటికొచ్చినట్లు తిట్టడం దారుణమన్నారు. నోరు దగ్గర పెట్టుకుంటే ఎంతకైనా మంచిదని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వ పని అయిపోయిందని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని సుజాత వ్యాఖ్యానించారు.

# ఏపీని నేర రాజధానిగా చేస్తున్న జగన్‌రెడ్డి

- బీసీ బిడ్డపై పెట్రోల్ పోసి తగులబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రంలో గాల్లో దీపంలా బీసీలకు రక్షణ : వీరంకి వెంకట గురుమూర్తి



గుంటూరు జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం, రాజోలు గ్రామ పంచాయతీ పరిధిలోని ఉప్పలవారిపాలెం గ్రామంలో బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, అడ్డుకున్న బాలిక సోదరుడు ఉప్పల అమర్నాథ్ గౌడ్‌పై పెట్రోల్ పోసి నిప్పు పెట్టడం అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టం ఏ స్థాయిలో హననానికి గురవుతున్నాయో ఈ ఘటన అర్థం పడుతోంది. ఒక వ్యక్తిని పట్టపగలు, నడిరోడ్డుపై పెట్రోల్ పోసి తగుల బెట్టే స్థాయిలో వీధి రౌడీలు, గూండాలు రెచ్చిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ వైఖరే కారణం. గంజాయి, మద్యం విచ్చల విడి అమ్మకాలతో ఒళ్లు తెలియకుండా ప్రవర్తిస్తున్నారు. తాలిబాన్లు పాలిస్తున్న ఆఫ్ఘనిస్థాన్‌లో కూడా ఈ స్థాయి అక్రమాలు చోటు చేసుకుంటాయో లేదో గానీ, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోంది. స్కూల్ విద్యార్థిపై కర్రలు, రాడ్లతో దాడులు చేసి హత్యలు చేస్తుంటే పోలీసులు, ప్రభుత్వం ఏం చేస్తోంది? దిశ పేరుతో హడావుడి చేసిన జగన్ రెడ్డి.. ఈ ఘటనపై ఏం మాట్లాడుతారు? రాష్ట్రంలో బీసీలు బతకకూడదా? బీసీలను అణచివేయాలనేలా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నందువే.. చంద్రబాబు గారు రక్షణ చట్టం తెస్తామని ప్రకటించారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి ఘటనపై స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. నిందితులను అరెస్ట్ చేసి, చర్యలు తీసుకోకుంటే.. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లంతా ఏకమై జగన్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని వీరంకి వెంకట గురుమూర్తి హెచ్చరించారు.

## టిడ్కో ఇళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



2,62,216 ఇళ్లు చంద్రబాబు నాయుడు కడితే వాటికి రంగులేసుకుని మేము కట్టామని మాట్లాడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇల్లు కట్టిన వాడిని బిల్డర్ అంటారు రంగులు వేసిన వాడిని పెయింటర్ అంటారు. ఆ విషయం తెలియని స్థితిలో ఉన్నారన్నారు. సిఎఫ్ఎంఎస్‌లో ఎప్పుడెప్పుడు ఈ నిర్మాణాలకు ఎంత ఖర్చు పెట్టారో బయట పెట్టండని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల ముందు అన్ని ఫ్రీ అని నేడు 300 స్క్వేర్ యార్డ్స్ అంటున్నారు. రూపాయికి ఇల్లు ఇస్తాను అని డ్రామాలు నాలుగేళ్లు నడిపారని ఆయన అన్నారు. పునాదులు ఎప్పుడు పడ్డాయి నిర్మాణాలు ఎప్పుడు చేశారు బయట పెట్టమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోస్టుమార్టం జరగకుండానే అమర్‌నాథ్ మృతదేహాన్ని తరలిస్తారా?

- గుంటూరులో ఆందోళన వ్యక్తం చేసిన బీసీ సంఘ నేతలు
- రాష్ట్రంలో నానాటికి పెరిగిపోతున్న విష సంస్కృతి
- అరాచాకాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉప్పాల అమరనాథ్‌గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించకుండా పోలీసులు హడావిడిగా తిరలించడాన్ని వ్యతిరేకిస్తూ గుంటూరులో టీడీపీ బీసీ విభాగం నాయకులు, పలువురు బీసీ సంఘ నేతలు ఆందోళన చేపట్టారు. గుంటూరు జీజీహెచ్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోస్టుమార్టం రిపోర్టు లేకుండానే ఏలా తరలిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో నానాటికి విష సంస్కృతి పెరిగిపోతుందని, చిన్న విషయాలకు సైతం దాడులకు తెగబడటం బాధాకరమన్నారు. బాపట్లలో జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలు ఉప్పాలవారిపాలెం గౌడ అడ బిడ్డతో అసభ్యంగా ప్రవర్తించిన వారిని అడ్డుకున్నందుకు ఆమె సోదరుడిని.. మమ్మల్నే అడ్డుకుంటారా అనే అహంకారంతో పదో తరగతి చదువుతున్న ఉప్పాల అమరనాధ్ గౌడ్ అనే విద్యార్థిపై కాపు అతి భయంకరముగా హింసించి, కర్రలతో రాడ్లతో కొట్టి, పెట్రోల్ పోసి తగల పెట్టడం దుర్మార్గమని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాలపై దాడులు, హత్యలు నిత్యకృత్యమయ్యాయని, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛగా బతికే హక్కుల్ని కూడా కాలరాస్తూ



దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. అసలు రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏమయ్యాయో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందో అన్న సందేహం కలిగేలా అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారు. నిందులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.




# గుడివాడ టిడ్కో ఇళ్లు చంద్రబాబు గారి కృషి



## వైసీపీ రంగులు వేయక ముందు

## 2019



## రంగులు వేసిన తరువాత

## 2023